


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 75 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం సోమవారం 26 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 75 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM MON 26 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



## తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదు

- భాషా అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం స్టాలిన్ నివాళి
- తమిళనాడులో హిందీకి ఎప్పటికీ స్థానం లేదని స్పష్టీకరణ
- హిందీ రుద్దడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని మరోసారి ఉద్ఘాటన
- అమరవీరులకు నివాళులర్పించిన పళనిస్వామి, విజయ్

- మిగతా 2లో...



# ఏర్పాట్లు ఘనం.. పలితం శూన్యం



- సామాన్య భక్తులు సౌకర్యాలు కంటే - విఐపి సేవలలో తరించిన జిల్లా అధికారులు
- ప్రచారం ఒకటి.. ఆచరణ మరొకటి
- గంటల తరబడి కదలని క్యూ లైన్లు
- టిక్కెట్లు ఉన్నా దర్శనం దూరం
- వీఐపీ సేవలకే జిల్లా అధికారుల మక్కువ
- చిన్నారులు, వృద్ధులకు తప్పని అవస్థలు
- భక్తుల ఆగ్రహంతో ఉద్రిక్తత
- పోలీసుదేవస్థాన అధికారుల సమన్వయ లోపం
- రథసప్తమి ఘనతను మసకబార్చిన వ్యవస్థలు

**రాష్ట్ర పండుగగా ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహించిన అరసవెల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి ఉత్సవాలు చివరికి సామాన్య భక్తులకు శ్రమలు, అవస్థలే మిగిల్చాయి. 'సాధారణ భక్తులకే ప్రాధాన్యం' అంటూ ప్రచారం చేసిన జిల్లా యంత్రాంగం, వీఐపీ సేవలకే మొగ్గుచూపడంతో గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడి భక్తులు తీవ్ర అసహనానికి లోనయ్యారు. ఏర్పాట్లు ఘనంగా కనిపించినా, ఫలితం మాత్రం శూన్యంగానే మిగిలిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం/అరసవిల్లి జనవరి 25 :** కలియుగ ప్రత్యక్ష దైవం అరసవెల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి ఉత్సవాలు భక్తులకు కష్టాలనే మిగిల్చింది. రథసప్తమి ఉత్సవాలు ఐదురోజులు రాష్ట్ర పండుగుగా ఘనంగా నిర్వహించి, ఉత్సవాలకు సంస్కృత కార్యాక్రమాలతో పాటు వినోద కార్యక్రమాలు ఘనంగా జిల్లా అధికారులు పాలకులు నిర్వహించారు. అంతే కాకుండా రథసప్తమి రోజు స్వామివారి దర్శనానికి వచ్చే సాదారణ భక్తులకు మొదటి ప్రాదాన్యత అని జోరుగా ప్రచారం చేసారు. దీంతో భక్తులు దర్శనాలు సాఫీగా అవుతాయని స్వామివారి దర్శనానికి బారీగా తరలి వచ్చారు. అయితే దర్శనానికి వచ్చిన భక్తులకు అరసవల్లిలో చుక్కలు కనిపించాయి. గంటల తరబడి క్యూ లైన్లలో పడిగాపులు పడాల్సి వచ్చింది. అంతేకాకుండా క్యూలైన్లు గంటల కోలది కదలకపోవడంతో అరసవల్లిలో రథసప్తమి వేళ ఉద్రిక్తత చోటుచేసుకుని భక్తుల ఆగ్రహం జ్వాలలు చెలరేగాయి. టిక్కెట్లు ఉన్నా క్యూ లైన్‌లోకి అనుమతి నిరాకరణ చెయ్యడంతో పాటు ఆలయ అధికారులు సాదారణ భక్తులకు కంటే వీఐపీ సేవలకే ప్రాదాన్యత నివ్వడంతో భక్తులు మండిపడ్డారు. జిల్లా అధికారులు, నాయుకులు గత కొన్ని రోజులుగా ప్రచారంలో సామాన్య భక్తులకే ప్రాదాన్యత అన్న ప్రచారం గాలీ మాటలు గానే మిగిలాయాన్నమాట సర్వత్రా వినిపిస్తోంది. సామాన్య భక్తులను కనీసం పట్టించుకునే దాకాలు ఎక్కడా కనబడలేదు. దీంతో భక్తులు తీవ్రంగా అధికారులు తీరుపై మండిపడ్డారు. అంతేకాక చిన్నారులు, వృద్ధులు క్యూలైన్లలో తీవ్ర అవస్థలు పడినప్పటికీ తమని పట్టించుకునే వారు లేరంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రాష్ట్ర పండగగా ఐదు రోజులుగా జిల్లా అధికారులు, పాలకులు చేసిన హడావుడి కాస్తా వారి హంగులకే తప్పా సామాన్య భక్తులకు సత్వర దర్శనం కల్పించడంలో జిల్లా యంత్రాంగం పూర్తి వైఫల్యం చెందింది. ఇటు పోలీస్ అటు దేవస్థాన అధికారుల సమన్వయ లోపమే గందరగోళానికి ప్రదాన కారణంగా మారిందని ప్రతీనోట వినిపిస్తోంది. జిల్లా అధికారులు తీరుతో ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో భక్తులకు ఇబ్బందులు తప్పలేదు.దీంతో ప్రచారంలో చూపిన రథసప్తమి ఘనత మసకబార్చి భక్తులకు అవ్యవస్థలు మిగిల్చాయని సర్వత్రా వినబడుతుంది.





## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం..

### ఏపీకి నిధులు రాబట్టాలని ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం

- పార్లమెంటు బడ్జెట్ సమావేశాలపై టీడీపీ ఎంపీలతో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీకి అత్యధిక నిధులు రాబట్టాలని ఎంపీలకు స్పష్టమైన ఆదేశం
- అమరావతికి రెండో విడత నిధులు, పోలవరం పూర్తికి సహకారం కోరాలని సూచన
- విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పిలుపు

- మిగతా 2లో...



## బంకర్ లో దాక్కున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ!

- అమెరికా దాడి చేస్తుందనే భయంతో ఖమేనీ రక్షణకు అధికారుల ఏర్పాట్లు
- టెహ్రాన్ లోని గుర్తుతెలియని ప్రాంతంలో ఉన్న బంకర్ లోకి తరలింపు
- బంకర్ నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలను కలిపేలా ఏర్పాట్లు ఉన్నట్లు సమచారం

పెన్ పవర్ డెస్క్:ఇరాన్ ను యుద్ధ మేఘాలు కమ్ముకుంటు న్నాయి. అమెరికా సైనిక బలగా లు ఇరాన్ వైపు కదులుతున్నట్లు వార్తలు వెలువడుతు న్నాయి. అగ్రరాజ్యం

- మిగతా 2లో...

## సిక్కు తలపాగా ధరించిన పవన్ కల్యాణ్..



- మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్‌తో కలిసి నాందేడ్ గురుద్వారాను సందర్శించిన పవన్ కల్యాణ్
- గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు, చాదర్ సమర్పణ
- పవన్ కల్యాణ్‌ను ఘనంగా సత్కరించిన గురుద్వారా కమిటీ
- గురు తేగ్ బహదూర్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి
- ఆయన త్యాగం తరతరాలకు స్ఫూర్తినిస్తుందన్న పవన్ కల్యాణ్

- మిగతా 2లో...

## 'మన్ కీ బాత్' లో అనంతపురం గురించి ప్రస్తావించిన ప్రధాని మోదీ

- మన్ కీ బాత్ లో అనంతపురం ప్రజల జల సంరక్షణ కృషిని ప్రశంసించిన మోదీ
- 10కి పైగా జలాశయాల పునరుద్ధరణ, 7 వేల మొక్కలు నాటారని అభినందన
- దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని కితాబు




పెన్ పవర్ డెస్క్:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ప్రజల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నప్పటికీ, అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జల సంరక్షణలో చూపిస్తున్న చొరవ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కరవుకు చిరునామాగా మారిన ప్రాంతంలో సామూహిక కృషితో మార్పు తీసుకువస్తూ

- మిగతా 2లో...

## ప్రభుత్వ జీతం నాకు వద్దు.. ఒక్క రూపాయి కూడా తీసుకోను

### మంతెన సంచలన నిర్ణయం

- ఏపీ ప్రభుత్వ యోగా, నేచురోపతి సలహాదారుగా నియమితులైన మంతెన
- క్యాబినెట్ హోదా ఉన్నా జీతం, సౌకర్యాలు తీసుకోబోనని ప్రకటన
- సీఎం చంద్రబాబు ముందు కఠిన నిబంధనలు పెట్టిన మంతెన సత్యనారాయణ రాజు
- ప్రభుత్వ ధనం ప్రజలదని, దాన్ని స్వీకరించనని స్పష్టీకరణ
- నిస్వార్థ సేవ చేయాలన్న మంతెన నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు

- మిగతా 2లో...





## ఎవరికీ తలవంచం

పెన్ పవర్ డెస్క్:తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం (టీవీకే) ఒంటరిగానే విజయం సాధిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ పేర్కొన్నారు. మరికొద్ది నెలల్లో జరిగేది ఎన్నికల పోరు కాదని.. ప్రజాస్వామ్య యుద్ధమన్నారు. మహాబలిపురంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

- మిగతా 2లో...

## జగన్‌కు ఆ అర్హతే లేదు

### మంత్రి నిమ్మల ఆగ్రహం

పెన్ పవర్ డెస్క్: రాజకీయాల్లో పార్టీని నడిపే అర్హత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి లేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. జగన్ పాదయాత్రపై ఆయన స్పందించారు. జగన్ పాదయాత్ర చేస్తోంది జనం కోసం

- మిగతా 2లో...






## సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మశ్రీ'...

### మొత్తం 113 మంది 'పద్మశ్రీ'అవార్డులు

- కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి పద్మ పురస్కారాల ప్రకటన
- వివిధ రంగాలకు చెందిన 113 మంది ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు
- తెలుగు రాష్ట్రాల నుంచి మురళీ మోహన్, దీపికా రెడ్డి, గద్దె రాజేంద్ర ప్రసాద్‌లకు పురస్కారం
- మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, రామారెడ్డి మామిడిలకు గౌరవం
- క్రీడాకారులు రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ

పెన్ పవర్ డెస్క్:ప్రముఖ సినీ నటులు, నటకిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్‌లకు ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారం లభించింది. కళారంగంలో వారు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం వారిని ఈ అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది. 2026 సంవత్సరానికి గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర

- మిగతా 2లో...

## ఎడిటర్ వ్యూ

# పాదయాత్ర అసలు ప్లాన్ అదేనా? వ్యూహం వర్కవుట్ అవుతుందా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు కేంద్రంలో పట్టు సడలలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా జగన్ పై ఉన్న కేసులు రవ్వంత కూడా కదలడం లేదు. అందులో టీడీపీ కేంద్రంలో ప్రధాన భాగస్వామిగా ఉంది. టీడీపీ వల్లనే కేంద్రంలో బీజేపీ మనుగడ కొనసాగుతుంది. అయినా సరే కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవడంలో మాత్రం చంద్రబాబు విఫలమవుతున్నారు. జగన్ అది అడ్వాంటేజీగా తీసుకున్నారు. రెండేళ్లు గడిచిపోతుంది. మరో ఏడాదిన్నరలో జగన్ పాదయాత్రను ప్రారంభించబోతున్నారు. పాదయాత్ర మొదలయితే ఇక కేసుల్లో కదలిక ఉండటం కష్టమేనని అందరికీ తెలుసు. పాదయాత్ర సమయంలో కేసులను కదిలించి లేనిపోని సానుభూతిని కూటమి కొని తెచ్చుకోలేదు.

### అదే జగన్ ధీమా...

అందుకే జగన్ ధీమాగా ఉన్నట్లు కనపడుతుంది. మరొకవైపు పాదయాత్ర ఈసారి సుదీర్ఘంగా కొనసాగించాలని జగన్ నిర్ణయించుకున్నారు. దాదాపు ఏడాదిన్నరకు పైగానే ఆయన జనంలో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. జగన్ పాదయాత్రకు ఏదైనా అడ్డంకులు కల్పించినా, నిబంధనల పేరుతో అడ్డు చెప్పినా గత యువగళం పాదయాత్ర తరహాలో మరొకసారి ఏపీలో జగన్ కు అనుకూలంగా సెంటిమెంట్ రాసుకుంటుంది. అందుకే జగన్ పాదయాత్రకు దిగారు. తన పాదయాత్రకు ఏ మాత్రం అడ్డంకి సృష్టించినప్పటికీ అది తనకు, తన పార్టీకి అనుకూలంగా మారుతుందని జగన్ అంచనా వేస్తున్నారు. సానుభూతి కోసం జగన్ ఖచ్చితంగా ప్రయత్నించే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి.

### పాదయాత్ర మొదలయితే...

మరొకవైపు ఇప్పటికే క్యాడర్, లీడర్లు బయటకు వస్తున్నారు. ఇక పాదయాత్ర మొదలయితే మరింత ఉధృతి మొదలవుతుంది. అప్పుడు కేసుల పేరుతో ఏం చేసినా అది జగన్ కు అడ్వాంటేజీగా మారుతుందన్న అంచనాలున్నాయి. జగన్ కూడా అదే కోరుకుంటున్నాడు. తనపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసి జైల్లో పెడితే చంద్రబాబు తరహాలో సానుభూతి వర్క్ అవుట్ అవుతుందని ఆశిస్తున్నారు. కానీ జగన్ స్ట్రాటజీ తెలిసిన చంద్రబాబు రాష్ట్రం నుంచి కాకుండా తమ చేతులకు మట్టి అంటకుండా కేంద్ర దర్యాప్తు సంస్థల చేత అరెస్ట్ చేయించాలన్న ఆలోచన చేసినా కూటమిలో బీజేపీ కూడా భాగస్వామి కాబట్టి అది కూడా జగన్ కు సానుకూలమైన అంశమే. అందుకే జగన్ ఈ వ్యూహానికి తెరతీశారు. చంద్రబాబు మాత్రం జగన్ కేసుల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకు రావడంలో విఫలమయ్యారన్న ముద్ర ఇప్పటికే టీడీపీ క్యాడర్ లో పడింది. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

## బంకర్ లో దాక్కున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ!

- మొదటి పేజి తరువాయి

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దావోస్ వేదికగా ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇరాన్ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. అమెరికా దాడి చేసే అవకాశం ఉండడంతో తమ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీని కాపాడుకోవడానికి చర్యలు చేపట్టారు. ఖమేనీని గుర్తుతెలియని ప్రాంతంలో ఉన్న బంకర్ లోకి తరలించినట్లు సమాచారం. టెహ్రాన్ లోనే ఈ బంకర్ ఉన్నప్పటికీ కొంతమంది ఉన్నతాధికారులకు తప్ప అది ఎక్కడుందనే విషయం ఎవరికీ తెలియదని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయితే, ఖమేనీని ఉంచిన బంకర్ నుంచే టెహ్రాన్ లోని వివిధ ప్రాంతాలకు వెళ్లేలా పలు సొరంగాలకు అనుసంధానించినట్లు తెలుస్తోంది. సుప్రీం లీడర్ గా తన ఆఫీసు విధులు నిర్వర్తించేందుకు వీలుగా తన చిన్న కుమారుడు మసూద్ ఖమేనీకి బాధ్యతలు అప్పగించారని ఇరాన్ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కార్యనిర్వాహక వర్గంతో సమన్వయ పనులు కూడా ఆయనే చూడనున్నట్లు తెలిపాయి. అయితే, ఈ వార్తలను ఇరాన్ ప్రభుత్వ వర్గాలు అధికారికంగా ధృవీకరించలేదు.

## తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదు

- మొదటి పేజి తరువాయి

తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదని డీఎంకే అధినేత, సీఎం ఎం.కె. స్టాలిన్ స్పష్టం చేశారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 'భాషా అమరవీరుల దినోత్సవం' సందర్భంగా గతంలో హిందీ వ్యతిరేక ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వారిని ఆయన స్మరించుకున్నారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని తమ రాష్ట్రం ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా స్టాలిన్ చెన్నైలోని భాషా అమరవీరులు తలముత్తు, నటరాజన్ స్మారకం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎండీఏ భవనంలో వారి విగ్రహాలను ఆవిష్కరించారు. "తమిళ భాషను ప్రాణంలా ప్రేమించే రాష్ట్రం, హిందీ రుద్దడాన్ని ఐక్యంగా ఎదుర్కొంది. ప్రతిసారీ అదే తీవ్రతతో నిరసన తెలిపింది" అని స్టాలిన్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందీ వ్యతిరేక ఉద్యమ చరిత్ర, డీఎంకే నేతలు సీఎన్ అన్నాదురై, ఎం. కరుణానిధి పాత్రను వివరిస్తూ ఒక వీడియోను కూడా పంచుకున్నారు. 1964-65 మధ్యకాలంలో హిందీకి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో ఆత్మార్పణం చేసుకున్న వారిని తమిళనాడు 'భాషా అమరవీరులు'గా గౌరవిస్తోంది. కేంద్రం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 ద్వారా హిందీని రుద్దే ప్రయత్నం జరుగుతోందని డీఎంకే ఆరోపిస్తున్న నేపథ్యంలో తమిళనాడులో తమిళం, ఇంగ్లీష్ అనే ద్విభాషా సూత్రమే అమలవుతోంది. మరోవైపు అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ కూడా భాషా అమరవీరులకు నివాళులు అర్పించారు. "తల్లి తమిళం మా ప్రాణంతో సమానం" అని పళనిస్వామి పేర్కొన్నారు.

# సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మశ్రీ'...

- మొదటి పేజి తరువాయి

హోం మంత్రిత్వ శాఖ శనివారం రాత్రి పద్మ పురస్కారాల జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాది మొత్తం 131 మందిని పద్మ అవార్డులు వరించాయి. ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్‌లతో పాటు, మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం, విద్య)లకు పద్మశ్రీ లభించింది. తెలంగాణ నుంచి చంద్రమౌళి గడ్డమనుగు (సైన్స్ అండ్ ఇంజనీరింగ్), దీపికా రెడ్డి (కళలు), గూడూరు వెంకట్ రావు (వైద్యం) సహా పలువురు ఈ గౌరవాన్ని అందుకున్నారు.

కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం, విద్య వంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతలలో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్ఆర్ఐలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ప్రదానం చేస్తారు.

### పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైంది వీరే..

1. ఎ.ఇ. ముత్తునాయగం - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - కేరళ
2. అనిల్ కుమార్ రస్తోగి - కళలు - ఉత్తర ప్రదేశ్
3. అంకే గౌడ ఎం. - సామాజిక సేవ - కర్ణాటక
4. ఆర్మిడా ఫెర్నాండెజ్ - వైద్యం - మహారాష్ట్ర
5. అరవింద్ వైద్య - కళలు - గుజరాత్
6. అశోక్ ఖాడే - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
7. అశోక్ కుమార్ సింగ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - ఉత్తర ప్రదేశ్
8. అశోక్ కుమార్ హల్దార్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
9. బల్దేవ్ సింగ్ - క్రీడలు - పంజాబ్
10. భగవాన్‌దాస్ రైక్వార్ - క్రీడలు - మధ్యప్రదేశ్
11. భరత్ సింగ్ భారతి - కళలు - బీహార్
12. భిక్ల్యా లడక్యా ధిందా - కళలు - మహారాష్ట్ర
13. బిశ్వ బంధు (మరణానంతరం) - కళలు - బీహార్
14. బ్రిజ్ లాల్ భట్ - సామాజిక సేవ - జమ్మూ మరియు కాశ్మీర్
15. బుద్ధ రష్మి మణి - ఇతరాలు (పురావస్తు శాస్త్రం) - ఉత్తర ప్రదేశ్
16. డాక్టర్ బుధ్రి తాటి - సామాజిక సేవ - ఛత్తీస్‌గఢ్
17. చంద్రమౌళి గడ్డమనుగు - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
18. చరణ్ హెంబ్రామ్ - సాహిత్యం, విద్య - ఒడిశా
19. చిరంజీ లాల్ యాదవ్ - కళలు - ఉత్తర ప్రదేశ్
20. దీపికా రెడ్డి - కళలు - తెలంగాణ
21. ధార్మిక్‌లాల్ చునీలాల్ పాండ్యా - కళలు - గుజరాత్
22. గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ - కళలు - ఆంధ్ర ప్రదేశ్
23. గఫ్రుద్దీన్ మేవాతి జోగి - కళలు - రాజస్థాన్
24. గంభీర్ సింగ్ యోన్‌జోన్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
25. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (మరణానంతరం) - కళలు - ఆంధ్ర ప్రదేశ్
26. గాయత్రి బాలసుబ్రమణియన్, రంజని బాలసుబ్రమణియన్ (ద్వయం) - కళలు - తమిళనాడు
27. గోపాల్ జీ త్రివేది - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - బీహార్
28. గూడూరు వెంకట్ రావు - వైద్యం - తెలంగాణ
29. హెచ్.వి. హండే - వైద్యం - తమిళనాడు
30. హాలీ వార్ - సామాజిక సేవ - మేఘాలయ
31. హరి మాధబ్ ముఖోపాధ్యాయ (మరణానంతరం) - కళలు - పశ్చిమ బెంగాల్
32. హరిచరణ్ సైకియా - కళలు - అస్సాం
33. హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లర్ - క్రీడలు - పంజాబ్
34. ఇందర్‌జిత్ సింగ్ సిద్ధూ - సామాజిక సేవ - చండీగఢ్
35. జనార్దన్ బాపురావ్ బోథే - సామాజిక సేవ - మహారాష్ట్ర
36. జోగేష్ దేవురి - ఇతరాలు (వ్యవసాయం) - అస్సాం
37. జుజెర్ వాసి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - మహారాష్ట్ర
38. జ్యోతిష్ దేబ్‌నాథ్ - కళలు - పశ్చిమ బెంగాల్
39. కె. పజనివేల్ - క్రీడలు - పుదుచ్చేరి
40. కె. రామసామి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తమిళనాడు
41. కె. విజయ్ కుమార్ - సివిల్ సర్వీస్ - తమిళనాడు
42. కబీంద్ర పుర్కాయస్థ (మరణానంతరం) - పబ్లిక్ అఫైర్స్ - అస్సాం
43. కైలాష్ చంద్ర పంత్ - సాహిత్యం, విద్య - మధ్యప్రదేశ్
44. కళామండలం విమల మీనన్ - కళలు - కేరళ
45. కేవల్ కృష్ణన్ థక్రాల్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
46. ఖేమ్ రాజ్ సుంద్రియాల్ - కళలు - హర్యానా
47. కొల్లకల్ దేవకి అమ్మ జి - సామాజిక సేవ - కేరళ
48. కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
49. కుమార్ బోస్ - కళలు - పశ్చిమ బెంగాల్
50. కుమారసామి తంగరాజ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తెలంగాణ
51. ప్రొఫెసర్ (డా.) లార్స్-క్రిస్టియన్ కోచ్ - కళలు - జర్మనీ
52. లియుడ్మిలా విక్టోరోవ్నా ఖోఖ్లోవా - సాహిత్యం, విద్య - రష్యా
53. మాధవన్ రంగనాథన్ - కళలు - మహారాష్ట్ర
54. మాగంటి మురళీ మోహన్ - కళలు - ఆంధ్ర ప్రదేశ్
55. మహేంద్ర కుమార్ మిశ్రా - సాహిత్యం, విద్య - ఒడిశా
56. మహేంద్ర నాథ్ రాయ్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
57. మామిడాల జగదీశ్ కుమార్ - సాహిత్యం, విద్య - ఢిల్లీ
58. మంగళా కపూర్ - సాహిత్యం, విద్య - ఉత్తర ప్రదేశ్
59. మీర్ హాజీభాయ్ కసంభాయ్ - కళలు - గుజరాత్
60. మోహన్ నగర్ - సామాజిక సేవ - మధ్యప్రదేశ్
61. నారాయణ్ వ్యాస్ - ఇతరాలు (పురావస్తు శాస్త్రం) - మధ్యప్రదేశ్
62. నరేష్ చంద్ర దేవ్ వర్మ - సాహిత్యం, విద్య - త్రిపుర
63. నీలేష్ వినోద్‌చంద్ర మాండ్లేవాలా - సామాజిక సేవ - గుజరాత్
64. నురుద్దీన్ అహ్మద్ - కళలు - అస్సాం
65. ఓతువార్ తిరుత్తణి స్వామినాథన్ - కళలు - తమిళనాడు
66. డాక్టర్ పద్మ గుర్మెట్ - వైద్యం - లడఖ్
67. పల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి - వైద్యం - తెలంగాణ
68. పోఖిలా లెక్తేపి - కళలు - అస్సాం
69. డాక్టర్ ప్రభాకర్ బసవప్రభు కోరే - సాహిత్యం, విద్య - కర్ణాటక
70. ప్రతీక్ శర్మ - వైద్యం - యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
71. ప్రవీణ్ కుమార్ - క్రీడలు - ఉత్తర ప్రదేశ్
72. ప్రేమ్ లాల్ గౌతమ్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - హిమాచల్ ప్రదేశ్
73. ప్రోసెన్‌జిత్ ఛటర్జీ - కళలు - పశ్చిమ బెంగాల్
74. డాక్టర్ పుణ్ణియమూర్తి నటేశన్ - వైద్యం - తమిళనాడు
75. ఆర్. కృష్ణన్ (మరణానంతరం) - కళలు - తమిళనాడు
76. ఆర్.వి.ఎస్. మణి - సివిల్ సర్వీస్ - ఢిల్లీ
77. రబిలాల్ తుడు - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
78. రఘుపత్ సింగ్ (మరణానంతరం) - ఇతరాలు (వ్యవసాయం) - ఉత్తర ప్రదేశ్
79. రఘువీర్ తుకారాం ఖేడ్కర్ - కళలు - మహారాష్ట్ర
80. రాజస్తపతి కాళియప్ప గౌండర్ - కళలు - తమిళనాడు
81. రాజేంద్ర ప్రసాద్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
82. రామారెడ్డి మామిడి (మరణానంతరం) - ఇతరాలు (పశు సంవర్ధన) - తెలంగాణ
83. రామమూర్తి శ్రీధర్ - ఇతరాలు (రేడియో ప్రసారాలు) - ఢిల్లీ
84. రామచంద్ర గోడ్‌బోలే, సునీత గోడ్‌బోలే (ద్వయం) - వైద్యం - ఛత్తీస్‌గఢ్
85. రతిలాల్ బోరిసాగర్ - సాహిత్యం, విద్య - గుజరాత్
86. రోహిత్ శర్మ - క్రీడలు - మహారాష్ట్ర
87. ఎస్.జి. సుశీలమ్మ - సామాజిక సేవ - కర్ణాటక
88. సంగ్యుసంగ్ ఎస్. పోంగెనర్ - కళలు - నాగాలాండ్
89. సంత్ నిరంజన్ దాస్ - ఇతరాలు (ఆధ్యాత్మికత) - పంజాబ్
90. శరత్ కుమార్ పాత్ర - కళలు - ఒడిశా
91. సరోజ్ మండల్ - వైద్యం - పశ్చిమ బెంగాల్
92. సతీష్ షా (మరణానంతరం) - కళలు - మహారాష్ట్ర
93. సత్యనారాయణ్ నువాల్ - వాణిజ్యం, పరిశ్రమలు - మహారాష్ట్ర
94. సవితా పునియా - క్రీడలు - హర్యానా
95. ప్రొఫెసర్ షఫీ షౌక్ - సాహిత్యం, విద్య - జమ్మూ మరియు కాశ్మీర్
96. శశి శేఖర్ వెంపటి - సాహిత్యం, విద్య - కర్ణాటక
97. శ్రీరంగ్ దేవాబా లాడ్ - ఇతరాలు (వ్యవసాయం) - మహారాష్ట్ర
98. శుభా వెంకటేశ అయ్యంగార్ - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - కర్ణాటక
99. శ్యామ్ సుందర్ - వైద్యం - ఉత్తర ప్రదేశ్
100. సిమాంచల్ పాత్రో - కళలు - ఒడిశా
101. శివశంకరి - సాహిత్యం, విద్య - తమిళనాడు
102. డాక్టర్ సురేష్ హనగవాడి - వైద్యం - కర్ణాటక
103. స్వామి బ్రహ్మదేవ్ జీ మహారాజ్ - సామాజిక సేవ - రాజస్థాన్
104. టి.టి. జగన్నాథన్ (మరణానంతరం) - వాణిజ్యం, పరిశ్రమలు - కర్ణాటక
105. తగా రామ్ భీల్ - కళలు - రాజస్థాన్
106. తరుణ్ భట్టాచార్య - కళలు - పశ్చిమ బెంగాల్
107. టెచి గుబిన్ - సామాజిక సేవ - అరుణాచల్ ప్రదేశ్
108. తిరువారూర్ భక్తవత్సలం - కళలు - తమిళనాడు
109. తృప్తి ముఖర్జీ - కళలు - పశ్చిమ బెంగాల్
110. వీళినాథన్ కామకోటి - సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - తమిళనాడు
111. వెంపటి కుటుంబ శాస్త్రి - సాహిత్యం, విద్య - ఆంధ్ర ప్రదేశ్
112. వ్లాదిమిర్ మెస్త్‌విరిష్విలి (మరణానంతరం) - క్రీడలు - జార్జియా
113. యుమ్నమ్ జాత్రా సింగ్ (మరణానంతరం) - కళలు - మణిపూర్

## సిక్కు తలపాగా ధరించిన పవన్ కల్యాణ్..

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం మహారాష్ట్రలోని ప్రఖ్యాత నాందేడ్ తఖ్త్ సచ్ ఖండ్ గురుద్వారాను సందర్శించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలిసి ఆయన ఈ పర్యటనలో పాల్గొన్నారు. సిక్కుల పదో గురువు గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ఇరువురు నేతలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పవిత్ర చాదర్‌ను సమర్పించారు. గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొనేందుకు నాందేడ్ వచ్చిన పవన్ కల్యాణ్, మధ్యాహ్నం సచ్ ఖండ్ గురుద్వారాకు చేరుకున్నారు. గురుద్వారా ఛైర్మన్ డాక్టర్ విజయ్ సత్పాల్ సింగ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా గురుద్వారా ప్రముఖులు పవన్ కల్యాణ్‌కు సంప్రదాయ సిక్కు తలపాగాను అలంకరించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి ఫడ్నవిస్‌తో కలిసి ప్రధాన మందిరంలోకి ప్రవేశించారు. గురు గోవింద్ సింగ్ సమాధి వద్ద ప్రార్థనలు చేసి, చాదర్ సమర్పించారు. గురుద్వారా గ్రంథీలు పవిత్ర వస్త్రంతో పవన్ కల్యాణ్, ఫడ్నవిస్‌లను ఆశీర్వదించారు. దర్శనం అనంతరం గురుద్వారా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ డొనేషన్ మెషీన్‌ను వారు ప్రారంభించారు. అంతకుముందు, తొలిసారి గురుద్వారాకు విచ్చేసిన పవన్ కల్యాణ్‌ను సిక్కు మత పెద్దలు ఘనంగా సత్కరించారు. గురుద్వారా జ్ఞాపికతో పాటు, సిక్కులు పవిత్రంగా భావించే కిర్పాన్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... "గురు తేగ్ బహదూర్ సింగ్ దేశం మొత్తానికి స్ఫూర్తిప్రదాత. ఆయన చేసిన త్యాగం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. అలాంటి మహనీయుడి షాహిదీ సమాగమంలో పాల్గొనడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను" అని తెలిపారు. సిక్కుల ఐదు అత్యున్నత పీఠాల్లో ఒకటైన ఈ గురుద్వారా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## ప్రభుత్వ జీతం నాకు వద్దు.. ఒక్క రూపాయి కూడా తీసుకోను

ప్రముఖ యోగా, ప్రకృతి వైద్య నిపుణుడు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు తన ప్రభుత్వ పదవికి సంబంధించి ఒక ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యోగా, నేచురోపతి విభాగం సలహాదారుగా నియమితులైన ఆయన, క్యాబినెట్ హోదా ఉన్నప్పటికీ ప్రభుత్వం నుంచి జీతభత్యాలు గానీ, ఇతర సౌకర్యాలు గానీ స్వీకరించబోనని స్పష్టం చేశారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఆయన తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. గతేడాది డిసెంబర్‌లో సీఎం చంద్రబాబు.. మంతెన సత్యనారాయణ రాజును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించిన విషయం తెలిసిందే. బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రభుత్వం చేపడుతున్న 'సంజీవని' వంటి ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేందుకు ఆయన సలహాలు తీసుకోవాలని సీఎం భావించారు. ఈ నేపథ్యంలో మంతెనతో సీఎం చంద్రబాబు దాదాపు 20 నిమిషాల పాటు చర్చించి, పదవిని చేపట్టాలని కోరారు. అయితే, ఈ పదవిని స్వీకరించడానికి తాను మొదట విముఖత చూపినట్లు మంతెన తెలిపారు. కేవలం తెరవెనుక ఉండి సలహాలు ఇస్తానని చెప్పగా, అధికారిక హోదా ఉంటేనే సూచనలకు విలువ ఉంటుందని, పనులు వేగంగా జరుగుతాయని సీఎం చంద్రబాబు నచ్చజెప్పినట్లు వివరించారు. ముఖ్యమంత్రి కోరికను కాదనలేక పదవిని స్వీకరించడానికి అంగీకరించినప్పటికీ, తాను కొన్ని కఠినమైన షరతులు విధించినట్లు మంతెన పేర్కొన్నారు.

"నేను ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా జీతంగా తీసుకోను. ప్రభుత్వ వాహనం సహా ఎలాంటి సౌకర్యాలు వినియోగించుకోను. ఈ నిబంధనలకు అంగీకరిస్తేనే బాధ్యతలు చేపడతాను" అని సీఎంకు తేల్చిచెప్పగా, ఆయన అందుకు సమ్మతించారని మంతెన వెల్లడించారు. గత 35 ఏళ్లుగా తన పుస్తకాలపై వచ్చే ఆదాయంతోనే జీవిస్తున్నానని, తాను నిర్వహిస్తున్న ఆశ్రమం నుంచి కూడా జీతం తీసుకోలేదని ఆయన తెలిపారు. ప్రభుత్వ ధనం ప్రజలదేనని, దానిని స్వీకరించకూడదనేది తన జీవిత నియమమని ఆయన అన్నారు.

## 'మన్ కీ బాత్' లో అనంతపురం గురించి ప్రస్తావించిన ప్రధాని మోదీ

- మొదటి పేజి తరువాయి

దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.

2026 సంవత్సరంలో తొలిసారిగా జరిగిన 130వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా చాలా కాలంగా వర్షాభావ పరిస్థితులతో, నీటి కొరతతో అల్లాడుతోందని గుర్తుచేశారు. ఈ క్లిష్ట పరిస్థితులను అధిగమించడానికి స్థానిక ప్రజలు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడకుండా, స్వయంగా 'చేతను' అనే కార్యక్రమం ద్వారా జలాశయాల పునరుద్ధరణకు నడుం బిగించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇప్పటివరకు 10కి పైగా చెరువులు, కుంటలను

పునరుద్ధరించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 7 వేలకు పైగా మొక్కలను నాటారని మోదీ వివరించారు. కరవు సీమలో పచ్చదనం నింపేందుకు, భూగర్భ జలాలను పెంచేందుకు వారు చేస్తున్న ఈ సామూహిక కృషి దేశానికే ఆదర్శమని ప్రశంసించారు

## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం..

త్వరలో జరగనున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ ఎంపీలకు కీలక దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రానికి అత్యధికంగా కేంద్ర నిధులు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీలకు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలను పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావించాలని చంద్రబాబు సూచించారు. ముఖ్యంగా అమరావతి మౌలిక సదుపాయాల అభివృద్ధికి రెండో విడత నిధులు, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసేందుకు కేంద్ర సహకారం, విశాఖ రైల్వే జోన్‌కు నిధులు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి, జాతీయ రహదారుల వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇప్పటికే అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. రెండో విడతలో కూడా ఇదే తరహా సాయం కోరుతున్నాం" అని పేర్కొన్నారు. అలాగే, "పోలవరం ప్రాజెక్టును 2027 కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాము. ఆ దిశగా కేంద్రం కూడా సహకరించాలి" అని వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, అధిక నిధులు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎంపీలందరూ చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం ఆదేశాలతో, బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ వాణిని బలంగా వినిపించేందుకు టీడీపీ ఎంపీలు సిద్ధమవుతున్నారు.

## జగన్‌కు ఆ అర్హతే లేదు

- మొదటి పేజి తరువాయి

కాదని, అధికారం కోసమని ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలోకి ఉన్న సమయంలో ఇసుక, మైనింగ్, లిక్కర్, భూ కబ్జాలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. అసత్యాలు ప్రచారం చేయడంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అని వ్యాఖ్యానించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేప పథకాలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్నా.. వైసీపీ అబద్ధాలు చెబుతోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు చెబుతున్న అసత్యాలను టీడీపీ నేతలు, కార్యకర్తలు తిప్పికొట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు.

## ఎవరికీ తలవంచం

- మొదటి పేజి తరువాయి

కేంద్ర ఎన్నికల సంఘం టీవీకే పార్టీకి 'విజిల్' గుర్తు కేటాయించిన సంగతి తెలిసిందే. దీన్ని ఆయన ఇక్కడ ఆవిష్కరించారు. 'తమిళనాడు ఎన్నికల్లో ఒంటరిగానే విజయం సాధిస్తాం. అందుకు తగ్గ సైన్యం మావద్ద ఉంది. ఇది ఎన్నికల పోరు కాదు.. ప్రజాస్వామ్య యుద్ధం. అన్నాడీఎంకే ప్రత్యక్షంగా.. డీఎంకే పరోక్షంగా భాజపాకి సరెండర్ అయ్యాయి. టీవీకే ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గదు. డీఎంకే ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చింది. ఎవరికీ తలవంచం.. దేనికీ రాజీపడే ప్రసక్తే లేదు. మనమందరం కలిసికట్టుగా ఉంటే విజయం మనదే. రాష్ట్రంలో అవినీతి అంతానికి సమయం ఆసన్నమైంది' అని విజయ్ అన్నారు. దుష్ట శక్తులను, అవినీతిపరులను ఎదుర్కొనే ధైర్యం తమ పార్టీకి మాత్రమే ఉందన్నారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# శబరి నదిలో యువకుడి గల్లంతు



**చింతూరు పెన్ పవర్ జనవరి 25:** చింతూరు బీసీ కాలనీకి చెందిన చల్ల వెంకటరమణ (19), తండ్రి చల్ల కృష్ణ (తాపీ మేస్త్రి) శబరి నదిలో గల్లంతయ్యాడు. ఎయిర్టెల్ టవర్ సమీపంలో స్నానానికి నదిలో దిగిన యువకుడు ప్రమాదవశాత్తు ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటన సాయంత్రం 5.30 గంటల సమయంలో జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు గాలింపు చర్యలు చేపట్టగా, ఇప్పటివరకు యువకుడి ఆచూకీ లభించలేదు. ఘటనపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఘటనపై విచారణ ప్రారంభించారు.

## పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు! చీకటి మాటున వ్యాపారం

## దుకాణంలో కొని బయట రూ.40 పెంచి అమ్మకాలు




**సీతానగరం, పెన్ పవర్, జనవరి 25:** రాష్ట్ర ప్రభుత్వం బెల్టు షాపుల ద్వారా మద్యం అమ్మకాలను నిషేధించినప్పటికీ సీతానగరం మండలంలోని చీకటి మాటున బెల్టు షాపుల్లో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. బెల్టు షాపుల ద్వారా ఆదాయం దండిగా ఉండటం వీటి నిర్వహణకు కూటమి ప్రభుత్వం పరోక్షకంగా సహకరించడంతో గతంలో ఎన్నడూ లేనంతగా ఇవి పెరిగిపోయాయి. గుడి బడి అనే తేడా లేకుండా దాదాపు ప్రతి కిళ్లీ షాపుల్లో రెస్టారెంట్ లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. గతంలో మేజర్ గ్రామాల్లో మూడు నుంచి నాలుగు మైనర్ గ్రామాల్లో ఒకటి లేదా రెండు బెల్ట్ షాపులు మాత్రమే నడిచేవి ప్రస్తుతం నాగంపల్లి చీపురుపల్లి అచ్చయ్యపాలెం బొబ్బిలంక వంగలపూడి తదితర గ్రామాల్లో 10 నుండి 15 గ్రామాల్లో ఐదు నుండి ఏడు షాపులు యధేచ్ఛగా నడుస్తున్నాయి. నిరుద్యోగులకు ప్రభుత్వం ఉపాధి అవకాశాలు చూపకపోవడం బెల్టు షాపుల ద్వారా ఆదాయం ఉండడంతో పలువురు వీటివైపు ఆకర్షితులవుతున్నారు. మద్యం విధానంలో నిబంధనల మేరకు వ్యవహరించాలని ఎవరైనా అదుపుతప్పి వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రస్తుతం వాటి ఊశే పట్టించుకోవడం లేదు. గ్రామాల్లో జనావాసాల మధ్య బెల్టు షాపులు నిర్వహించడంతో మద్యం మత్తులో మందుబాబులు సమీపంలోని ఇళ్ల వద్దకు వెళ్లి తలుపులు తడుతుండడంతో నిత్యం గ్రామాల్లో గల్లాట తప్పడం లేదు. అధికారులుకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే వారే లేరు జిల్లా ఉన్నతాధికారులు విజిలెన్స్ అధికారులు మొక్కుబడిగా దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. తప్ప పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఒక మద్యం షాపు నుంచి నెలవారి సిండికేట్లు పెద్ద ఎత్తున ముడుపులు చెల్లిస్తుండడంతో వారు అటువైపు చూపటం లేదని ప్రజలు బహిరంగనే ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.

# విచారణ అధికారులను మార్పు చేసిన ఐటీడీఏ పీవో



పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

**వై రామవరం, పెన్ పవర్, జనవరి 25 :** అడ్డతీగల సహాయ గిరిజన సంక్షేమ అధికారిపై వచ్చిన అవినీతి ఆరోపణలను విచారణ చేయుటకు ఏటిడబ్ల్యూఓ స్థాయికి మించిన అధికారులను ఐటిడిఏ పిఓ నియమించడం జరిగిందని కొందరు ఉపాధ్యాయులు తెలిపారు.

నిబంధనలకు విరుద్ధం గా విచారణ అధికారుల నియామకం అనే పెన్ పవర్ దిన పత్రికలో వచ్చిన కథనంపై రంపచోడవరం ఐటిడిఏ పిఓ స్పందించారని తెలిపారు. గతంలో ఏటిడబ్ల్యూఓ స్థాయికి సమాన స్థాయి కలిగిన ఎంపీడీవో, ఎంఈఓ, తహసిల్దార్ ను నియమించడం జరిగిందని తెలిపారు. ఈనెల తొమ్మిదవ తేదీన పెన్ పవర్ దినపత్రికలో వెలువడిన కథనంపై ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్మరణ్ రాజ్ స్పందిస్తూ సబ్ కలెక్టర్, డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, అడ్డతీగల తాహసిల్దార్ ను విచారణ అధికారులుగా నియమించారని తెలిపారు. అడ్డతీగల ఏ టీ డబ్ల్యు ఓ పై వచ్చిన అవినీతి ఆరోపణలను, ప్రైవేట్ పర్చేసింగ్ లో మనీ ట్రావెల్ ను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కొందరు ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. ఏటిడబ్ల్యూఓ పై వచ్చిన అవినీతి ఆరోపణలలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, కొందరు ఉపాధ్యాయులు ఏజెంట్లుగా పని చేశారని అంటున్నారు. అడ్డతీగల ఏటిడబ్ల్యూఓ పరిధిలో అడ్డతీగల, రాజోవమ్మంగి, గంగవరం, వై రామవరం మండలాలు ఉన్నాయని తెలిపారు. గత సంవత్సరం జరిగిన ప్రైవేట్ పర్చేసింగ్ లో లక్షలాది రూపాయలు మనీ ట్రావెల్ జరిగిందని అంటున్నారు. అదేవిధంగా జనవరి ఒకటో తేదీన హాస్టల్ వార్డెన్ లను, ప్రధానోపాధ్యాయులను ఏటిడబ్ల్యూఓ ఆఫీసుకు పిలిపించుకుని తాను ఏ విధమైన అవనీతికి పాల్పడలేదని లిఖితపూర్వకంగా రిపోర్టులు వ్రాయించుకున్నారని పలువులు ఉపాధ్యాయులు తెలిపారు. గిరిజన విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని సక్రమంగా మెనూ ఇంప్లిమెంట్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు సంఘ నాయకులు కోరుతున్నారు.

# జాలిపూడి గ్రామంలో రూ.51లక్షల పనులకు శంకుస్థాపన





**ఏలూరు జనవరి 25 పెన్‌పవర్ :** దెందులూరు నియోజక వర్గం ఏలూరు రూరల్ మండలం జాలిపూడి గ్రామంలో రూ.51 లక్షల విలువైన పనులకు ఆదివారం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్,నెక్స్‌జన్ అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రమ్మణ్యంలతో కలిపి ఆదివారం భూమి శంఖుస్థాపన నిర్వహించారు.వీటిలో రూ.8 లక్షల విలువైన మైక్రోఫిల్టర్,రూ.40 లక్షలు విలువైన శెట్టిబలిజ కమ్యూనిటీ భవన నిర్మాణం 8 లక్షలు ,పైపులైన్ల మర్మత్తు పనులు,వాల్ పిట్టింగ్ పనులు ఉన్నాయి.90వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓహెచ్ నిర్మాణానికి ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్,దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ శంఖుస్థాపన చేశారు.గ్రామంలో శిదిలావస్థకు చేరిన ఓహెచ్ ఆర్ స్థానే దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్,ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ సహకారంతో ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు జాలిపూడి ఉపసర్పంచ్ దాసరి నరసింహారావు (బుజ్జిబాబు) తెలిపారు.తొలుత 60వేల సామర్థ్యం కలిగిన ట్యాంక్ సామర్థ్యాన్ని గ్రామ ప్రజల సౌకర్యార్థం ట్యాంకు నిర్మాణాన్ని 90 వేల లీటర్ల సామర్థ్యానికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాల మేరకు ట్యాంకు సామర్థ్యాన్ని పెంచడం జరిగిందన్నారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్న ఎమ్మెల్యే కృషిని జాలిపూడి అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్ దాసరి నాగమల్లేశ్వరి అభివృద్ధి కమిటీ తరపున ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,ఎంపి పుట్టామహేష్ కుమార్,నెక్స్‌జన్ అధినేత అడుసుమిల్లి మెంటక సుబ్రమ్మణ్యం గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్‌డివిజనల్ ఇంజనీర్,ఆర్‌డబ్ల్యు ఎస్ డిఇ,ఏలూరు ఎండివో నాగరాజ కుమారి,ఏలూరు రూరల్ మండలం తహశీల్దార్ జాలిపూడి పంచాయితీ ఉప సర్పంచ్ దాసరి నరసింహారావు జాలిపూడి అభివృద్ధి కమిటీ కమిటీ కమిటీ అధ్యక్షురాలు దాసరి నాగమల్లీశ్వరి,ఉపాధ్యక్షుడు గండికోట నారాయణ,కార్యదర్శి ఎం.సీతారామయ్య,కోశాధికారి ఆత్రగడ్డ సత్యవతి,సహాయ కార్యదర్శి ఎం.వెంకట రాజారావు,కమిటీ సభ్యులు,జాలిపూడి గ్రామ టిడిపి అధ్యక్షుడు,మాజీ ఎంపిటీసీ,జాలిపూడి పిఏసిఎస్, అధ్యక్షులు,పర్సన్‌లు నందిగం రమేష్,కోడి రామకృష్ణ,తెలుగుదేశం పార్టీ నాయకులు,పార్టీ కార్యకర్తలు పంచాయితీ ఇన్చార్జి కార్యదర్శి ఏ.శ్రీనివాస వర్మ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్డతీగలలో జాతీయ ఓటర్ల దినోత్సవం...



**అడ్డతీగల,పెన్ పవర్,జనవరి 25:** అడ్డతీగల మండలంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఆదివారం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఓటర్ల భాగస్వామ్యాన్ని, ప్రోత్సహించడం, ఓటు హక్కు ప్రాముఖ్యం గురించి ప్రజలలో అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని అడ్డతీగల తాసిల్దార్ దొరకయ్య, ఎంపీడీవో కుమార్ తెలిపారు. కొత్తగా ఓటు హక్కుపొందే వయసు వచ్చిన యువతలో చైతన్యం నింపడం దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి, వారి పేర్లు ఓటరు జాబితాలో చేర్చడం జరుగుతుందని, అడ్డతీగల తాసిల్దార్ దొరకయ్య అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని, ముఖ్యంగా యువత దీనికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానంతరం సీనియర్ సిటిజన్స్ గాడే. మరియమ్మ, కలగంటి. నారాయణమ్మలకు గౌరవార్థం తాసిల్దార్, ఎంపీడీవో శాలువా కప్పి సన్మాన చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ . కృష్ణ , కె.జగ్గారావు, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు .



## 77వ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 24:** స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణ నాయక్, కె.ఆర్.ఆర్.సి ఎస్డిసి ప్రతినిధి కె. భాస్కర్ రెడ్డి లు ఆదివారం పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశామన్నారు.ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా పెరేడ్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పోలీస్, హోం గార్డ్స్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్కౌట్స్ అండ్ గైడ్స్, విద్యార్థి విభాగాల సమన్వయంతో నిర్వహించే ఈ పెరేడ్‌లో క్రమశిక్షణ, జాతీయ భావం ప్రతిబింబించే విధంగా విన్యాసాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. పెరేడ్ రిహార్సల్స్‌ను పకడ్బందీగా నిర్వహించి, గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రత్యేక శోభ తీసుకు రానున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేసే విధంగా శకటాల ప్రదర్శనను ఆకర్షణీయంగా నిర్వహించాలని ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలను ప్రతిబింబించే శకటాలు స్టాల్స్ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డి.ఆర్.డి.ఏ, సెర్ప్, మెప్మా, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్, వ్యవసాయం మరియు హార్టికల్చర్ శాఖలు, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు, డీపీఓ & ఎస్.ఈ ఆర్.డబ్ల్యు.ఎస్, పాఠశాల విద్య సమగ్ర శిక్ష, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్య శాఖ, పశు సంవర్ధక శాఖ, విద్యుత్ సంస్థ ) తదితర శాఖలు శకటాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరిశ్రమలు , బ్యాంకులు మరియు కేంద్ర ప్రాయోజిత పథకాలు, , ఐసిడిఎస్, మత్స్య శాఖ, రెవెన్యూ శాఖ, ఎస్సీ, బీసీ ఎస్టీ సంక్షేమ శాఖల ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలపై విస్తృత సమాచారం అందించేందుకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భద్రత, పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్, రాకపోకల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి సూచించారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# కోరుకొండ సూర్య నారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..

- భారీగా భక్తులు హాజరు..



**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 25:** కోరుకొండలో కోనేరు గట్టు వద్ద ఉన్న సూర్యనారాయణ స్వామి వారికీ ప్రత్యేక అలంకరణ చేపట్టి ఆలయం వద్ద రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నాయకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి స్వామివారిని దర్శించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. వచ్చిన భక్తులందరికీ ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్య ద్వారా మాత్రమే జ్ఞానం సమకూరుతుంది-ఎమ్మెల్యే మద్దిపాటి.






**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 25.** విద్య ద్వారా మాత్రమే మనిషి అనుకున్న లక్ష్యాలను సాధించగలరని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు అన్నారు. మండలంలోని జగన్నాధపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఏర్పాటు చేసి 25సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో జన్మల పుణ్యఫలం కారణంగా మానవజన్మ లభిస్తుందన్నారు. మానవ జన్మ సార్ధకం చేసుకోవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. మానవుడు జీవించిన కాలంలో ఎన్నో మంచి పనులు చేసి తరువాత తరం వారు గుర్తించుకోనే విధంగా సత్కార్యాలు చేయవలసి ఉందన్నారు. మన తర్వాత తరం వారికి మనం ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామానికి చెందిన వేములపల్లి వరలక్ష్మి మహాముని దంపతులు ఔదార్యంతో మూడు ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చి ఆదర్శప్రాయులుగా నిలవడం అభినందనీయం అన్నారు. ఆనాడు ఆ దంపతులు దాతృత్వంతో భూమి ఇవ్వడం కారణంగానే అక్కడ విద్యాలయం వెలసిందన్నారు. ఎందరో విద్యార్థులు ఆ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థితిలో ఉన్నారని కొనియాడారు. పలువురు గ్రామ ప్రముఖులు మాట్లాడుతూ గ్రామంలో రహదారులు అద్వాన్నంగా ఉన్నాయన్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానన్నారు. మాజీ జడ్పీ చైర్మన్ రాజేశ్వరి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా స్థలదాత మహాముని వరలక్ష్మి దంపతుల విగ్రహాన్ని ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామ తులసి, ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ నున్న వెంకట మోహన్ రావు, మాజీ జడ్పిటిసిలు ఉండవల్లి సుభాష్ చంద్రబోస్, ఈలి మోహిని పద్మజారాణి, మాజీ సర్పంచ్ సచ్చిదానంద, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొర్లపాటి రాము, నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు కాకర్ల రామ తులసి ఉపాధ్యాయులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై కూలిన భారీ వృక్షం



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 25 ;** జాతీయ రహదారి 516 డి పై దర్భ గూడెం పంచాయతీ పరిధిలో కొత్త పందు వారి గూడెం గ్రామం వద్ద రహదారి పై ఆదివారం సాయంత్రం భారీ వృక్షం పడింది. దీంతో వాహన రాకపోకలు రెండు కిలోమీటర్ల మేర స్తంభించిపోయింది. జీలుగుమిల్లి ఎస్ఐ వి క్రాంతి కుమార్, సిబ్బంది ఘటాహుటిన స్పందించి చారి వృక్షాన్ని తొలగించారు. వాహనాల కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. దీంతో గ్రామస్తులు, వాహనదారులు పోలీస్ సిబ్బందిపై కృతజ్ఞతలు తెలిపారు.ద

## అల్లూరి శ్రీ రామరాజు నూతన కార్యవర్గ సమావేశం...






**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి 25:** అడ్డతీగల మండలం వేటమామిడి పంచాయతీ పైడి పుట్ట గ్రామంలో అల్లూరి శ్రీ రామరాజు రచ్చబండ వద్ద, అల్లూరి శ్రీ రామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం నూతన లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సినీ హాస్యనటులు గౌతమ్ రాజు దంపతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ అల్లూరి రామరాజు తూర్పు ఏజెన్సీ ప్రాంతంలో పైడి పుట్ట గ్రామం నుండి ఆయన బ్రిటిష్ ప్రభుత్వంపై ఏ విధంగా దాడులు చేయాలి, అనేదానిపై కార్య చరణ నిర్మాణం పైడి పుట్ట గ్రామం నుంచే చేయడం జరిగిందని కావున పైడి పుట్ట గ్రామ ప్రజలతో ఆయనకు ఎనలేని సత్సంబంధాలు కొనసాగించే వారిని, ఆయన బ్రిటిష్ ప్రభుత్వంపై దాడి చేయడానికి ఇక్కడి నుండే పలు కార్యక్రమాలు చేపట్టినట్లుగా మాట్లాడారు, అదేవిధంగా ప్రతి గ్రామంలోనూ కూడా రామాలయంతో పాటుగా అల్లూరి విగ్రహం కచ్చితంగా ఉండాలని, ఆ విధంగా సంఘ సభ్యులు చర్యలు తీసుకోవాలని. ప్రతి గ్రామాన్ని కూడా పరిశీలించి ఆ గ్రామాల్లో నుండి సమస్యలను వెలుగుదీసి,సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి సభ్యుడు కూడా ఈ విధంగా పట్టుదలతో పని చేయాలని జిల్లా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతెన. సత్యనారాయణ రాజు,( గౌరవ అధ్యక్షులు ) సాగిన. సత్యనారాయణ రాజు( అధ్యక్షులు) ఈ . శ్రీకాంత్( ప్రధాన కార్యదర్శి) బళ్ళ. శ్రీనివాస్ ( ప్రధాన కార్యదర్శి ), దంతులూరి. సుబ్బరాజు( ఉపాధ్యక్షులు) వేటుకూరి కృష్ణంరాజు, వెల్లాలా. నాగార్జున, తణుకు. వెంకటరామయ్య (గౌరవ అధ్యక్షులు ) గౌతమరాజు దంపతులు, ఇందుకూరి. రామ సీత, కొమ్మన శ్రీనివాస్, పుచ్చల. రామకృష్ణ, అల్లూరి. శ్రీరామరాజు, శ్యామల వరలక్ష్మి, వాడపల్లి.వెంకట రమణమ్మ, స్టార్ శ్రీను, భాస్కరమని( ఉపాధ్యక్షులు), సోమిరెడ్డి. రాజు, పంపన. సూర్యతేజ, శివంగి. నాగేశ్వరరావు మరియు పైడి పుట్ట పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల అభిప్రాయాల మేరకు అభివృద్ధి పనులు



**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం , పెన్ పవర్, జనవరి 25:** ప్రజల ఆలోచనలకు తగ్గట్టుగా నగరంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు. స్థానిక 50వ డివిజన్‌లో గ్లో గార్డెన్ పక్కన రూ. 42 లక్షలతో పార్కు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పార్కులు, క్రీడా సౌకర్యాలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. 50వ డివిజన్‌లో ఇప్పటికే రూ. 1.10 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. మరో రూ. 1.60 కోట్లతో గ్లో గార్డెన్ పక్కన రోడ్డు, పరిసర ప్రాంతాల్లో పనులు త్వరలో ప్రారంభమవుతాయని, ఇంకా రూ. 60 లక్షల పనులు మిగిలాయని తెలిపారు. పార్కు లో మంచి వాకింగ్ ట్రాక్బాస్కెట్‌బాల్, వాలీబాల్, ఖో-ఖో కోర్టులు ఇతర క్రీడల సౌకర్యాలు రానున్నాయని అన్నారు. జిమ్ ఎక్విప్‌మెంట్‌ను భంగపరచకుండా దాని చుట్టూ వాకింగ్ ట్రాక్, గోడలు, లైటింగ్, ఎలక్ట్రికల్ వర్క్స్ చేస్తామని తెలిపారు. 50వ డివిజన్ అభివృద్ధికి రూ. 3.80 కోట్లు కేటాయించారు. ప్రతిపాదనలు ఉన్నాయన్నారు.భాస్కర్ నగర్ సొసైటీ గురించి జాయింట్ కలెక్టర్‌తో చర్చించామని, నెలాఖరానికి ఎంక్వైరీ రిపోర్ట్ వస్తుందని ఎమ్మెల్యే వాసు పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సేవలు అందిస్తున్నామని, ఆరోగ్యకరమైన కోసం పార్కులు తోడ్పడతాయని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే నగరం మొత్తం ఆరోగ్యకరంగా మారుతుందని సూచించారు. వార్డుల్లో పార్కుల అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ పెట్టుబడులు ఆకర్షిస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశానికి వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వస్తోందని, తెలుగు జాతి ప్రయోజనాల కోసం కష్టపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షులు మజ్జి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, డివిజన్ ఇంఛార్జి మరుకుర్తి రవి యాదవ్, తెలుగు యువత నాయకులు చింతపల్లి నాని, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరునికి ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 25:** సుపరి పాలన, ప్రజా సంక్షేమ, స్వేచ్ఛ సమాజ నిర్మాణానికి ఓటు వజ్రాయుధమని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని, ప్రతి పౌరునికి ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది అని మండల తాసిల్దార్ అంకం శ్రీనివాస్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా తాసిల్దార్ కార్యాలయం వద్ద సీతానగరం హై స్కూల్ విద్యార్థులతో నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొంది ప్రజాస్వామ్య విలువలను పెంపొందించాలని సూచించారు. అనంతరం ఓటు హక్కు దరఖాస్తు విధానం, నిబంధనలపై వివరించారు. ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుంది భవిష్యత్తుకు పునాది అని అన్నారు. ప్రతి పౌరుడు ఓటు హక్కును పొంది.. ప్రజా విలువ లను పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రయుధ: డా"రవి రామ్ కిరణ్ గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 25:** రాజమండ్రి రూరల్ నియోజకవర్గం...

హుకుంపేట బొప్పన సావిత్రమ్మ జిల్లా పరిషత్ హైస్కూల్ లో రూరల్ ఎమ్మార్వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాష్ట్ర ఆరోగ్య విభాగం ప్రధాన కార్యదర్శి డా "రవి రామ్ కిరణ్ గోరంట్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా"రవి రామ్ కిరణ్ గోరంట్ల మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని ఓటు హక్కును వినియోగించుకోవడం అందరి బాధ్యత అని, దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని,ప్రతి ఎన్నికల్లో తమ ఓటు హక్కును నిజాయితిగా విధిగా వియోగించుకోవాలని సూచించారు. అనంతరం సీనియర్ ఓటర్లును శాలువాతో సత్కారించి సన్మానించడం జరిగింది, ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, మరియు రంగోలి, పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు తదుపరి ఓటు కీ సంబంధించి బాల బాలికలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీడీపీ రూరల్ మండల అధ్యక్షులు మత్సెటి శివ ప్రసాద్, దుద్దుపూడి రమేష్, గారపాటి నాగేశ్వరావు, అల్లూరి నరసింహారావు, హేమ బిందు, వెలమటి రామకృష్ణ,ప్రధానోపాధ్యాయులు బి. ఎన్. వి. ఎస్. మూర్తి, ఎం ఇ ఓ తులసిదాస్, సి. ఆర్. పి. రామ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాజశ్యామల యాగంలో పాల్గొన్న జనసేన నాయకులు చిన్న బుజ్జి..

**జ్యోతిష్య రత్న శ్రీ అమర చందు వశిష్ఠ ఆధ్వర్యంలో..**



**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 25:** రథసప్తమి సందర్భంగా వశిష్ట శ్రీశ్రీశ్రీ వారాహి ప్రత్యంగిరా సహిత శ్రీ రాజ శ్యామల మహాయాగంలో బూరుగుపూడి జనసేన పార్టీ నాయకులు చిన్న బుజ్జి రాజమండ్రి జ్యోతిష రత్న శ్రీ అమర చందు వశిష్టి ఆధ్వర్యంలో నిర్వహించిన యాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువుగారి దగ్గరికి సుదూర ప్రాంతాల నుండి వచ్చినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చిన్న బుజ్జి మాట్లాడుతూ రథసప్తమి రోజు రాజశ్యామల యాగంలో గురువుగారితో పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆయన కొనియాడారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

# రథసప్తమి సూర్య జయంతి



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జనవరి 25 ;** ప్రతి ఒక్కరూ ఉదయం పూట సూర్య నమస్కారాలు చేయడం వలన శరీరక, మానసిక దృఢత్వం కలుగుతుందని ప్రధానోపాధ్యాయులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం వంక వారి గూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు రథసప్తమి సూర్య జయంతి కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యకిరణాల శక్తిని భారతీయ యోగ విద్యను నేర్పుతుందని అన్నారు. ఈ కిరణాలలో డి విటమిన్ ఉంటుందని అన్నారు. విద్యాలయాల్లో సూర్య నమస్కారాలు చేయించడం వలన విద్యార్థులకు ఏకాగ్రత, సంపూర్ణ ఆరోగ్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేదుల జనార్దన్ రావు, కే వెంకటేశ్వరరావు, టి లక్ష్మి, బాలాంజలి, దుర్గారాణి, రామలక్ష్మి, కృష్ణకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తూతు మంత్రంగా పశు ఆరోగ్య శిబిరాలు

**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 25;** మండలంలో పశు వైద్య శిబిరాలు నిర్వహించినట్లు ఎక్కడ కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ నెల 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు పశు వైద్య శాఖ ఏడి బుచ్చారావు 16వ తేదీన పత్రిక ప్రకటన లో తెలిపారు. ఇప్పటివరకు పశు వైద్య శిబిరాలు ఎక్కడ నిర్వహించారు కూడా తెలియని పరిస్థితి. పశువులకు, లేగా దూడలకు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు ఈ శిబిరంలో వేయాల్సి ఉంది. ఉచితంగా చికిత్సలు కూడా చేయించాలి. గ్రామాలలో రైతులకు కనీస సమాచారం కూడా ఇవ్వడం లేదని రైతులు తెలిపారు .ఏ గ్రామాలలో పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు తెలియని పరిస్థితి. తూతూ మంత్రంగా వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరాలు పెడుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు.. రైతులకు పశువులకు ఉపయోగపడే విధంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వారి అభివృద్ధికి సహకరించాలని పాడి రైతులు కోరుతున్నారు.

## ఓటు వజ్రాయుధం లాంటిది. జగదీశ్వరి.




**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్ జనవరి 25.** అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటర్ గా తమ పేరును నమోదు చేసుకోవాలని రాష్ట్ర క్రీడా ప్రాధికారిత సంస్థ నిర్వాహకురాలు కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. పోలవరం మండలంలోని చేగొండపల్లి గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. స్థానిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు సామాన్య మానవుడి చేతిలో వజ్రాయుధం లాంటిది అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ గా తమ పేరును నమోదు చేయించుకోవాలన్నారు. ఓటు ద్వారా మంచి వ్యక్తిని ప్రజాప్రతినిధిగా ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం ప్రజలకు కల్పించిందన్నారు. ఓటు దుర్వినియోగం కాకుండా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా సీనియర్ ఓటర్ కమ్మర మల్లమ్మని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యదర్శి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వార్ల ఆశీస్సులు అందరికీ ఉండాలి.

✷ శాప్ డైరెక్టర్ జగదీశ్వరి విజయ్.



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 25.** ప్రతి ఒక్కరూ భగవంతునిపై భయభక్తులు కలిగి ఉండాలని రాష్ట్ర క్రీడా ప్రాధికారిత సంస్థ నిర్వాకురాలు కొవ్వాసు జగదీశ్వరి, రాష్ట్ర టిడిపి ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ దంపతులు అన్నారు. ఏలూరు లక్ష్మి వరపు పేట లో కొలువై ఉన్న శ్రీ గంగానమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ వినుకొండ అంకమ్మ, శ్రీ పోతురాజు బాబు జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఏడు సంవత్సరాలకు ఒకసారి ఈ ఉత్సవాలు జరగనున్నాయి. జరుగుతున్న మహోత్సవాలకు జగదీశ్వరి విజయ్ దంపతులు హాజరయ్యారు. అమ్మవారి మేడలను సందర్శించి అమ్మవార్లను దర్శించుకుని ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జగదీశ్వరి విజయ్ దంపతులను ఆహ్వానించి సన్మానించారు.

## రుడా పరిధిలో మార్కెట్ విలువల పెంపుదల అభ్యంతరాలకు 29 వరకు గడువు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 25:** తూర్పు గోదావరి జిల్లాలోని రుడా పరిధిలో గల అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో భూముల మార్కెట్ విలువలను పెంచుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా రిజిస్ట్రార్ ఎస్. సత్యనారాయణ ఆదివారం తెలిపారు. ఈ పెంపుదల 01.02.2026 నుండి అమల్లోకి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో భూముల మార్కెట్ విలువల పెంపుదలపై శనివారం కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల మార్కెట్ విలువల పెంపుదల కమిటీ అధికారులతో ఇంచార్జి జిల్లా కలెక్టర్, వై. మేఘా స్వరూప్ అధ్యక్షతన సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పెంపుదల చేయనున్న మార్కెట్ విలువల జాబితాను వెబ్‌సైట్‌లోను, సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నోటీస్ బోర్డుల్లోను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కావున ప్రజలు తమ అభ్యంతరాలను 29.01.2026 లోపు సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో తెలియజేయవలసిందిగా జిల్లా రిజిస్ట్రార్ కోరారు.

## నరసాపురం గ్రామంలో ముగ్గుల పోటీలు..

* విజేతలకు కూటమి నాయకులు బహుమతులు..



**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 25:** కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలో అంబేద్కర్ నగర్ లో ముగ్గుల పోటీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న విజేతలకు కూటమి నాయకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ రాజ్



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ జనవరి 25** :నూతన పోలవరం జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిగా సిద్ధం చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. ఈనెల 26వ తారీకు సోమవారం పోలవరం జిల్లా రంపచోడవరం జూనియర్ కాలేజీ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. నూతన పోలవరం జిల్లా రంపచోడవరం జూనియర్ కాలేజీ ప్రాంగణంలో జరుగు గణతంత్ర దినోత్సవానికి ప్రజా ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు,జిల్లా అధికారులకు అదేవిధంగా విద్యార్థులకు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు సిబ్బందిని ఆహ్వానించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో గిరిజనులకు మంచి సేవలు అందించిన అధికారులకు సిబ్బందికి ఉత్తమ సేవ పురస్కారములు సంబంధించిన సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన వివిధ శాఖలకు సంబంధించిన శకటాలు,పోలీస్ శాఖతో కవాతు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎప్పటికప్పుడు గణతంత్ర దినోత్సవం వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు ఎపీఓ జనరల్ డిఎన్వి రమణ,ఐటిడిఏ పరిపాలన అధికారి యర్రంశెట్టి రాజు పర్యవేక్షణ కొరకు నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.ం

## జనవరి 26, 29 తేదీల్లో జిల్లాలో పీజిఆర్ఎస్ కార్యక్రమాలు రద్దు

* జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, పెన్ పవర్ । జనవరి 25 :**ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల్లో నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ (పీజిఆర్ఎస్) కార్యక్రమాన్ని జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

అలాగే జనవరి 29న పెనుమంట్ర ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించాల్సిన ప్రత్యేక పీజిఆర్ఎస్ కార్యక్రమాన్ని కూడా పరిపాలన కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు.

ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని, ఫిర్యాదులు అందజేయడానికి జనవరి 26 మరియు 29 తేదీల్లో జిల్లా కలెక్టరేట్, డివిజన్, మండల కార్యాలయాలకు ఎవరూ రావద్దని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రథసప్తమి సందర్భంగా గోవిందగిరి రంపచోడవరం ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారి సూర్యప్రభ వాహన సేవ





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 25** :తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో గోవిందగిరి, రంపచోడవరం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి సూర్యప్రభ వాహనంపై తిరుమాడ వీధి సేవను భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సూర్యప్రభ వాహనంపై విరాజిల్లి తిరుమాడ వీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. రథసప్తమి నాడు సూర్యనారాయణమూర్తి అనుగ్రహం విశేషమని, సూర్యప్రభ వాహన సేవకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆలయ అర్చకులు పార్థు స్వామి ,మణికంఠ స్వామి భక్తులకు వివరించారు.

వాహన సేవ పూర్తయ్యాక వాహన సేవకులకు, హాజరైన భక్తులకు స్వామివారి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ అధికారులు ఈ రూప్ సాయి మరియు ఢిల్లీ ప్రసాద్ పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఓటు హక్కు నమోదు చేసుకోవాలి






### జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్

### సబ్ కలెక్టర్ శుభం నౌక్వాల్

**రంపచోడవరం, పెన్ పవర్ జనవరి 25 :-** పోలవరం జిల్లాలోని 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటర్ ఎన్రోల్మెంట్ చేసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి,పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక తాసిల్దార్ వారి కార్యాలయము ప్రాంగణంలో జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని ముందుగా తాసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఓటు హక్కు ఉపయోగాల నినాదంతో వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులతో, రంపచోడవరం మండలంలోని సచివాలయాలకు సంబంధించిన సిబ్బందితో, పోలింగ్ బూత్ స్థాయి అధికారులతో, డిప్యూటీ తాసిల్దార్లతో, రంపచోడవరం ఐ టీ డి ఎ ప్రాజెక్ట్ అధికారి,జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్, చింతూరు ప్రాజెక్ట్ అధికారి శుభం నౌక్వాల్, ఎస్టి కమిషన్ మెంబర్ గొర్లె సునీత, తాసిల్దార్ పి. బాలాజీ భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం అంబేద్కర్ సెంటర్లో ఓటు హక్కు వినియోగంపై ఈ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన జాతీయ 16వ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్ మాట్లాడుతూ నూతన పోలవరం జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు వెంటనే ఆన్లైన్లో గాని, మాన్యువల్ దరఖాస్తులను తాసిల్దార్ కార్యాలయంలో సమర్పించవచ్చని ఆయన తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి వ్యక్తి నిర్భయంగా మీకు నచ్చిన అభ్యర్థులకు ఓటు వేసే హక్కు మన భారత రాజ్యాంగం హక్కు కల్పించిందని ఆయన అన్నారు. ఇక్కడికి వచ్చిన వారందరూ ఓటుహక్కు నైతిక బాధ్యత గురించి మీ మీ చుట్టు ప్రక్కల ఉన్న వారందరికీ అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. జిల్లాలోని ఎలాక్ట్రోల్ అధికారిగా జిల్లా కలెక్టర్ వారు ఉంటారని, డివిజన్ స్థాయిలో సబ్ కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారులు ఉంటారని, మండల స్థాయిలో తాసిల్దార్లు ఉంటారని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్, చింతూరు ప్రాజెక్ట్ అధికారి శుభం నౌక్వాల్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు తప్పనిసరిగా ఓటర్ ఎన్రోల్మెంట్ తప్పనిసరిగా చేసుకొని రానున్న రోజుల్లో ఏప్పుడు ఎన్నికలు వచ్చినా మీకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయవచ్చని ఆయన అన్నారు. ఏ ఎలక్షన్ లోనైనా ఎక్కువ శాతం పోలింగ్ అయ్యేవిధంగా అందరం కృషి చేయాలని ఆయన అన్నారు. ఒక్కొక్కసారి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి తలరాతలను రాసేది ఓటు అని ఆయన అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం లో అన్ని పోలింగ్ బూతులకు బి ఎల్ ఓ లను ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఓటు హక్కు అనేది మన భారత రాజ్యాంగం మన భారత పౌరులకు అక్కు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ నియోజకవర్గంలో వివిధ పాఠశాలల్లో అదేవిధంగా జూనియర్ కాలేజీలలో, డిగ్రీ కాలేజీలలో చదువుకున్న విద్యార్థులు ఓటుహక్కు విలువలు తెలుసుకొని 18 సంవత్సరాల నిండిన వెంటనే ఓటు హక్కుకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన అన్నారు. ఓటర్ ఎన్రోల్మెంట్ తీసుకునుటకు ఎన్నికల కమిషన్ ఒక యాప్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత మాట్లాడుతూ మన భారతదేశంలో ఓటు హక్కు చాలా ముఖ్యమైనదని అందుకు ఓటు హక్కు కలిగిన ప్రతి భారతీయులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా హక్కులు కల్పించడం జరిగిందని ఆమె అన్నారు. మన భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఓటు హక్కు చాలా ముఖ్యమైందని ఆమె అన్నారు. మన దేశం, మన రాష్ట్రం అభివృద్ధి చేసుకొనుటకు మంచి నాయకున్ని ఎన్నుకునేందుకు ఓటు హక్కు ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. వైస్ ఎంపీపీ బాలకృష్ణ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు దరఖాస్తులు ఆన్లైన్లో గాని, మ్యాన్యుల్లో గాని తాసిల్దార్ వారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని ఆయన అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు, ఎస్సే రైటింగ్, క్విజ్ పోటీలు, స్పీచ్ తదితర పోటీలలో ప్రతిభ కనబరిచిన 23 మందికి సర్టిఫికెట్లు అదేవిధంగా మండలంలోని బి ఎల్ ఓ లందరికీ సర్టిఫికెట్లు అదేవిధంగా సీనియర్ సిటిజనులకు పూలదండలతో సాల్వాలతో సన్మానించడం జరిగింది. అదేవిధంగా కొత్తగా 18 సంవత్సరాలు నిండిన ఐదుగురు యువతి యువకులకు ఓటర్ కార్డులు సబ్ కలెక్టర్ వారి, ఎస్టి కమిషన్ మెంబర్ వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులైన సబ్ కలెక్టర్ వారికి, ఎస్టి కమిషన్ మెంబర్ వారికి, వైస్ ఎంపీపీ బాలకృష్ణ గారికి, మాజీ సర్పంచ్ నిరంజని దేవి వారికి, రంపచోడవరం తాసిల్దార్ పి.బాలాజీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి. బాలాజీ,ఎంపీడీవో ప్రసాద్, మాజీ సర్పంచ్ వై.నిరంజని దేవి, డిప్యూటీ తాసిల్దారులు షేక్ పాయాజ్ భాష (జిలాని) సునీత, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిహెచ్.నిర్మల వీఆర్వోలు పి.రవికుమార్, చిన్న రాజు, ఇందిర, సత్యనారాయణ, ప్రభ, శివకుమార్, ఆనంద్, కార్యాలయ సిబ్బంది ప్రుధ్వీ, మణికంఠ, వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, వీఆర్వోలు,వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు'
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎండోమెంట్స్ ఆఫీసర్‌గా ఈ.వో బి.వి. చంద్రశేఖర్ ఎంపిక

రేపు భీమవరంలో జిల్లా కలెక్టర్ నాగరాణి చేతుల మీద ప్రశంస పత్రం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ । జనవరి 25** :77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ సేవలకు గాను కె. పెంటపాడు బైరాగి మఠం, తాడేపల్లిగూడెం బలుసులమ్మ ఆలయ ఎండోమెంట్స్ ఆఫీసర్ (ఈ.వో) బి.వి. చంద్రశేఖర్‌ను జిల్లా స్థాయి ఉత్తమ ఎండోమెంట్స్ ఆఫీసర్‌గా ఎంపిక చేశారు.

ఆలయ పరిపాలనలో పారదర్శకత, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, ఆదాయ వనరుల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించడం వంటి అంశాల్లో ఈ.వో చంద్రశేఖర్ అందించిన విశేష సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా రేపు భీమవరంలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఈ.వో బి.వి. చంద్రశేఖర్ ప్రశంస పత్రాన్ని స్వీకరించనున్నారు.

ఈ గౌరవం తమకు లభించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది తమపై మరింత బాధ్యతను పెంచిందని ఈ.వో చంద్రశేఖర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధి, భక్తుల సేవలో మరింత నిబద్ధతతో పని చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ.వో చంద్రశేఖర్‌ను అభినందించారు.

## రంపచోడవరంలో రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

* సుమారు 160 మందికి వైద్య సేవలు
* కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 25**

రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం సిరిగిందలపాడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు.

ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో సుమారు 160 మంది గిరిజన ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించినట్లు ఆయన వెల్లడించారు. శిబిరంలో డా. టి.వి. సుబ్బరావు, డా. శ్రీనివాస్ రాయుడు, డా. దాసరి ఉమా మహేష్, డా. ఐ. రాజేశ్ ఖన్నా పాల్గొని రోగులను పరిశీలించి చికిత్సలు అందించారు.

శిబిరంలో భాగంగా 73 మందికి రక్త పరీక్షలు, 14 మందికి థైరాయిడ్ పరీక్షలు, 5 మందికి ఈసీజీలు, 13 మందికి ఎక్స్‌రేలు, మరో 13 మందికి ఫిజియోథెరపీ సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు. అదేవిధంగా శిబిరానికి హాజరైన రోగులు మరియు సహాయకులకు అన్నదానం కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మిషన్ సిబ్బంది, వైద్య సేవల సమన్వయకర్త కనుమొను శ్రీనివాస్, వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# 16వ జాతీయ ఓటర్ల దినోత్సవంలో తాడేపల్లిగూడెం రూరల్ సీఐ బీబీ రవికుమార్ పాల్గొనడం అభినందనీయం





సీనియర్ ఓటర్లను సత్కరించి ప్రజాస్వామ్య విలువలపై అవగాహన

తాడేపల్లిగూడెం, పెన్ పవర్ । జనవరి 25 :

తాడేపల్లిగూడెం పట్టణంలో నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం రూరల్ సీఐ బీబీ రవికుమార్ పాల్గొని ప్రజాస్వామ్య విలువల ప్రాధాన్యతను వివరించారు. ఓటు హక్కు వినియోగం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా సీఐ రవికుమార్ సీనియర్ ఓటర్లను శాలువాలు, పుష్పమాలలతో ఘనంగా సత్కరించారు. అనేక సంవత్సరాలుగా ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థకు సేవలందిస్తున్న వృద్ధ ఓటర్లను గౌరవించడం ద్వారా యువతకు ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమం సందర్భంగా కార్యాలయ ఆవరణలో జాతీయ భావాన్ని ప్రతిబింబించే రంగవల్లులు ఏర్పాటు చేయగా, అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఓటర్ల నమోదు, ఓటు ప్రాముఖ్యత, ప్రజాస్వామ్యంలో పోలీస్ శాఖ పాత్రపై సీఐ రవికుమార్ అవగాహన కల్పించారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో ఓటు హక్కుపై మరింత చైతన్యం తీసుకువచ్చిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సహకరించారు.

# గ్రామాభివృద్ధిలో కోఆర్డినేటర్ల పాత్ర కీలకం

**ఒకరోజు శిక్షణలో గిరికిరణం ఆగ్రో ఫారెస్ట్ చైర్మన్ టి. వెంకటరమణ**



**గంగవరం, పవర్, జనవరి 25:**గంగవరం మండలంలోని గిరికిరణం ఆగ్రో ఫారెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ఇటీవల ఎంపికైన కోఆర్డినేటర్లకు శుక్రవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో అమలు చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ పని చేసే విధానం, సంస్థ లక్ష్యాలువిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ టి. వెంకటరమణ మాట్లాడుతూడ గ్రామ స్థాయిలో కోఆర్డినేటర్లు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో కోఆర్డినేటర్ల కృషి అవసరమని అన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై పనిచేస్తూ, వారి అవసరాలను గుర్తించి సంస్థకు తెలియజేయాల్సిన బాధ్యత కోఆర్డినేటర్లపై ఉందన్నారు. అలాగే సంస్థ డైరెక్టర్ అచ్చుత రత్నం (బేబి) మాట్లాడుతూడ గ్రామాల్లో పని చేసే సమయంలో అనుసరించాల్సిన విధానాలు, నివేదికల తయారీ, లబ్ధిదారుల ఎంపిక, క్షేత్రస్థాయి పర్యవేక్షణ వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు. శిక్షణ ద్వారా కోఆర్డినేటర్లలో నైపుణ్యాలు పెరిగి, సంస్థ లక్ష్యాలను విజయవంతంగా అమలు చేయగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపికైన కోఆర్డినేటర్లు ఉత్సాహంగా పాల్గొని, సందేహాలను నివృత్తి చేసుకున్నారు. భవిష్యత్తులో గ్రామీణాభివృద్ధి దిశగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# ఓటు హక్కు నమోదు తప్పనిసరి

**తాహసిల్దార్ శ్రీనివాసరావు**






**గంగవరం, పెన్ పవర్ ,జనవరి 25:**ప్రజాస్వామ్య వ్యవస్థలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని గంగవరం తాసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం గంగవరంలో తాసిల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం సీనియర్ సిటిజన్ అయిన గంగవరం సర్పంచ్ కలుముల అక్కమ్మ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు రెవెన్యూ సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి తొలి ద ర్యాలీ అనంతరం వై జంక్షన్ లో మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గంగవరం ఎస్ఐ వెంకటేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, మాజీ ఎంపిటిసి బుల్లియమ్మ ,రెవెన్యూ సిబ్బంది ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 200 సామూహిక వివాహాలకు దరఖాస్తుల ఆహ్వానం

**గూడెం కొత్తవీధి/పెన్ పవర్, జనవరి 25:**గూడెం కొత్తవీధి మండలంలో శ్రీ త్రిదండి చిన్నజియార్ స్వామి వారి దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 200 సామూహిక వివాహాలు నిర్వహించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు వివాహ వ్యయభారం భరించలేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, వారికి అండగా నిలిచే ఉద్దేశంతో ఈ సామూహిక వివాహాలను నిర్వహించనున్నట్లు అర్చకులు వెల్లడించారు. వివాహాలు చేసుకోవాలనుకునే అర్హత కలిగిన జంటలు దరఖాస్తులను పూర్తి చేసి, క్రింద పేర్కొన్న జైశ్రీరామ్ సభ్యులకు అందజేయాలని వారు కోరారు. సామూహిక వివాహాల్లో పాల్గొనే నూతన జంటలకు వస్త్రాలు, దండలు, తాళి, మెట్టెలు తదితర పూజా సామగ్రిని ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు వివరాల కోసం 8500719811, 6303477680, 9492673017, 7382294051 నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.



Daanadharma.org

సామూహిక వివాహ దరఖాస్తు

శ్రీ దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ (రిజిస్టర్ నం. 204/2019)
& వికాసతరంగిణి వారి దివ్యసముఖమునకు

తేది :

వరుడి వివరములు :

పేరు : .................................................. ఫోన్ నం. ..................
పుట్టినతేది :.................... వయస్సు:.................. ఆధార్‌నం :..................
కులము : .................................................. గోత్రము : ..................
తండ్రి పేరు :.................................................. ఫోన్ నం. ..................
గ్రామం:.................... మండలము:.................... జిల్లా :..................
రాష్ట్రము : ఆంధ్రప్రదేశ్.

వధువు వివరములు :

పేరు : .................................................. ఫోన్ నం. ..................
పుట్టినతేది :.................... వయస్సు:.................. ఆధార్‌నం :..................
కులము : .................................................. గోత్రము : ..................
తండ్రి పేరు :.................................................. ఫోన్ నం. ..................
గ్రామం:.................... మండలము:.................... జిల్లా :..................
రాష్ట్రము : ఆంధ్రప్రదేశ్.

పైన తెలిపిన మా ఇరువురికి ఇంతకుపూర్వము వివాహము కాలేదు. పెద్దల ఆశీస్సులతో జరుగు ఈ సామూహిక వివాహ మహోత్సవములో మమ్ములను ఒక జంటగా ఆశీర్వదించ ప్రార్థన.
ఇది మా ఇరువురి కుటుంబ సభ్యులము కలిసి ఇష్టపూర్వకముగా ఇస్తున్న వాంగ్మూలము.

వరుడి సంతకము :.................... వధువు సంతకము:....................

వరుడి ఫోటో

వధువు ఫోటో

సమన్వయ కర్త పేరు ..................
ఫోన్ నం. ..................
సంతకము ..................

వివాహమును బలపరుస్తూ
గ్రామ సర్పంచ్ సంతకం

వివాహమును బలపరుస్తూ
వి.ఆర్.ఓ. సంతకం

# యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా అప్పలనాయుడు



**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 25) :** అనకాపల్లిజిల్లా నర్సీపట్నం నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా గొలుగొండ మండలం ఏటిగైరంపేటకు చెందిన పాము అప్పలనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గంలోని జిల్లేడుపూడి నూకాంబిక ఆలయం వద్ద యలమంచిలి వేణు అధ్యక్షతన ఆదివారం జరిగిన నియోజకవర్గస్థాయి సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరణికాన బాబూరావు, ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు భరణికాన రామారావు , అనకాపల్లి జిల్లా గౌరవాధ్యక్షులు భరణికాన నరసింహమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శులు సబ్బి శ్రీనివాసరావు, కరక సోమునాయుడు, నాయకులు లండా అప్పన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఈగల అప్పారావు ( బంకు అప్పారావు), ఉపాధ్యక్షుడిగా పక్కుర్తి సత్యనారాయణ ( నగరం) లు ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా, నర్సీపట్నం మండలం అధ్యక్ష కార్యదర్శులుగా గడదాసు రాజు, బర్ల కృష్ణంరాజు, మాకవరపాలెం మండలం అధ్యక్ష కార్యదర్శులుగా మురుకుర్తి ఈశ్వర రావు, వైభోయిన నానాజీ, గొలుగొండ మండలం అధ్యక్ష కార్యదర్శులుగా గొంప వాసు, పట్నాల సత్తిబాబు, నాతవరం మండలం అధ్యక్ష కార్యదర్శులుగా మువ్వల నాగ సత్యనారాయణ, బంధం రాంబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు భరణికాన బాబూరావు మాట్లాడుతూ యాదవ సంఘం అధ్యక్షునిగా మూడేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్నానని, ఈ పదవీకాలంలో అనేక సేవా కార్యక్రమాలు సంఘం తరపున చేపట్టామన్నారు. ముఖ్యంగా జిల్లాలోని పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించామన్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న జిల్లాలోని అనేక యాదవ కుటుంబాలకు సంఘం తరపున ఆర్థిక సాయం అందజేశామన్నారు. మాజీ అధ్యక్షులు భరణికాన రామారావు మాట్లాడుతూ సంఘటితంగా ఉంటే సాధించుకోలేనిది ఏమీ లేదని, ఇకనుండి సంఘ సంక్షేమ అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఈ సమావేశంలో మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న యాదవ సంక్షేమ సంఘం సభ్యులకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీకాలంలో నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘశీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఒమ్మి నరసింగరావు, పిల్లా వెంకటేశ్వరరావు, మురుకుర్తి చిట్టియ్య, బొట్టా నాగరాజు, కొల్లి గంగాధర్ నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

# విశాఖ టీడీపీకి పట్టుకొమ్మ





**ఘనంగా టీడీపీ పార్లమెంట్ కార్యవర్గ ప్రమాణస్వీకారం**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 25 :**విశాఖ నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో టీడీపీ పార్లమెంట్ కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడిగా చోడే వెంకట పట్టాభిరామ్, ప్రధాన కార్యద ర్శిగా లోడగల కృష్ణతో పాటు ఇతర నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై న ఇంచార్జి మంత్రి డోలా బాల వీరాంజనే యులు మాట్లాడుతూ, "విశాఖ తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మ. ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలోనే అతిపెద్ద మెజారిటీలతో విశాఖ ఒక చారిత్రక రికార్డు సృష్టించింది" అని అన్నారు.

201419 టీడీపీ ప్రభుత్వ కాలంలో విశాఖను అభివృద్ధి పథంలో నడిపామని, 201924 వైసీపీ పాలనలో నగరాన్ని నాశనం చేశారని విమర్శించారు. పోలవరం నీటిని అనకాపల్లి వరకు తీసుకొచ్చిన ఘనత టీడీపీదేనని తెలి పారు. వైసీపీ నాయకులు భూకబ్జాలు, అవినీ తితో ప్రజలను ఐదేళ్లు ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. చివరకు ప్రజలు ఆ పాలనను భరించలేక ఇంటికి పంపించారని అన్నారు.

వైసీపీ హయాంలో చంద్రబాబు నాయుడిని విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో ఇబ్బందులకు గురిచే యడం, పవన్ కళ్యాణ్‌ను హోటల్‌లో అడ్డు కోవడం వంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని పేర్కొన్నారు. లోకేష్ రాజ్యాంగ గ్రంథాన్ని చేతిలో పట్టుకుని పాద యాత్ర చేసి రాజ్యాంగ విలువలను కాపాడారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, "విశాఖ టీడీపీ అంటే ఒక గొప్ప స్ఫూర్తి. పార్టీ కార్యకర్తల త్యాగాల వల్లే ఈ స్థాయిలో ఉన్నాం. కార్యకర్త లను ఎప్పటికీ మరవకూడదు" అని అన్నారు.

శాసనమండలి ప్రభుత్వ విప్ పీవీజీఆర్ నాయుడు గణబాబు మాట్లాడుతూ, వైసీపీ పాలనలో అప్పులేని మంగళవారం, అరెస్ట్ లేని శుక్రవారం, కబ్జా లేని స్థలం, బాధలేని మనిషి లేదని విమర్శించారు. వైసీపీ నేత పాదయాత్ర చేస్తే గుంతలు లేని రోడ్లు కూడా కనిపిస్తాయని ఎద్దేవా చేశారు. టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరామ్ మాట్లాడుతూ, విశాఖ ప్రజలు టీడీపీకి అద్భుతమైన మెజారిటీలు ఇచ్చారని కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు నాయుడు, లోకేష్‌కు విశాఖపై ప్రత్యేక ప్రేమ ఉందని అన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ మాట్లాడుతూ, కార్య కర్తల సంక్షేమానికి కట్టుబడి పనిచేసే పార్టీ టీడీపీ అని, సామాన్యులు, వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయ ణమూర్తి, శాసనమండలి సభ్యులు డా. వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, పీ.వి. విష్ణుకుమార్ రాజు, విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎన్టీఆర్ వైద్య సేవల చైర్మన్ సీతం రాజు సుధాకర్, వివిధ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ జట్టులో మర్రిపాలెం విద్యార్థిని




**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి25:**మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని వెచ్చంగి ప్రియాంక ఆంధ్రా యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపిక కావడం అభినందనీయమని కళాశాల యాజమాన్యం అన్నారు.

ఆంధ్రా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో, విశాఖపట్నంలోని గొన్న కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ యూనివర్సిటీ టీమ్ సెలెక్షన్ ట్రయల్స్‌లో, మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఫిజికల్ డైరెక్టర్ ఎల్. రమణమ్మ మార్గదర్శకత్వంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సుధా, వైస్ ప్రిన్సిపాల్ వికేటి మహాలక్ష్మి మాట్లాడుతూ... ఈ ట్రయల్స్‌లో బీఎస్సీ ఫిజిక్స్ తృతీయ సంవత్సరం చదువుతున్న కుమారి వెచ్చంగి ప్రియాంక తన ప్రతిభను చాటుతూ ఆంధ్రా యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారు.

ఈ విజయం ఆమె నిరంతర కృషికి, క్రమశిక్షణకు, అంకితభావానికి నిదర్శనం. ఈ ఘనత కళాశాలకే గర్వకారణంగా నిలిచింది అని వారు అన్నారు.

అలాగేఅధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అందరూ ప్రియాంక ని హృదయపూర్వకంగా అభినందించారు.

ప్రియాంక భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని కళాశాల యాజమాన్యం సిబ్బంది హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నారు.

# ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోండి...!



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 25 :** మండలంలోని మర్రిపాలెంప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే సుధా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకోవాలని, ఓటు హక్కు ప్రాముఖ్యతగురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు అదేవిధంగా రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు శెట్టి వెంకటరమణ మాట్లాడుతూ...విద్యార్థులు అందరూ తమ ప్రాంతంలోని ప్రజలకు ఓటు హక్కు గురించి వివరించాలని తెలియపరిచారు. అనంతరం ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర బృందం, విద్యార్థులు అందరూ కలిసి ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.

# విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించండి...!

**గిరిజనులకు, మోటార్ యూనియన్ కు పోలీస్ శాఖ సూచన**



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 25 :** తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని గిరిజనులకు,మోటార్ యూనియన్ నేతలకు, కొయ్యూరు సీఐ శ్రీనివాస్ ఎస్ ఐ కిషోర్ వర్మ సూచించారు. ఆదివారం వారపు సంతలో చుట్టుపక్కల నుంచి వచ్చే గిరిజనులకు అలాగే మోటార్ యూనియన్ నేతలకు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడంతో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా వారికి అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం ప్రమాదకరమని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని ఈ సందర్భంగా తెలియపరచారు.

# మా గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించండి.




**గుమ్మలక్ష్మీపురం జనవరి 25.పెన్ పవర్.**మా గ్రామానికి తారురోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం అందించిన గ్రామస్తులు.కురుపాం మండలం పెదగొత్తిలి పంచాయతీకి చెందిన నాగరకుంటుంబాయి గ్రామస్తులు ఆదివారం నాడు గుమ్మలక్ష్మీపురంలో ఉన్న కురుపాం ఎమ్మెల్యే & ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి క్యాంపు కార్యాలయంలో తమ గ్రామానికి తారురోడ్డు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందజేశారు. గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల తాము ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడి ఉన్నామని నిత్యవసర వస్తువులు తెచ్చుకునేందుకు ఇబ్బందిగా ఉంటుందని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు అత్యవసర వైద్య సేవలు అందించాల్సిన సందర్భాలలో అంబులెన్సులు గ్రామానికి చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో నాగర గ్రామం నుండి నాగరకుంటుంబాయి గ్రామం వరకు సుమారు 2 కిలోమీటర్ల తారురోడ్డు నిర్మాణానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎమ్మెల్యే ను కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే సమస్యను పరిశీలించి, రహదారి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# చిన రాజప్పతో ముద్రగడ భేటీ...రాజకీయ సంచలనమేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** ముద్రగడ పద్మనాభం వైసీపీలో కీలక నేతగా ఉన్నారు. ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ మెంబర్ గా వ్యవహరిస్తున్నారు. నిమ్మకాయల చినరాజప్ప గత టీడీపీ హయాంలో హోం మంత్రిగా ఉన్నారు. 2019లో వైసీపీ వేవ్ ని సైతం తట్టుకుని గెలిచారు. 2024 ఎన్నికల్లో మళ్ళీ గెలిచినా ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యేగానే ఉన్నారు. మంత్రి పదవులు ఏవీ దక్కలేదు. ఇదిలా ఉంటే ముద్రగడ ఆదివారం నేరుగా నిమ్మకాయల చినరాజప్ప ఇంటికి వెళ్ళి ఆయనతో భేటీ కావడం రాజకీయంగా సంచలనం అయింది.

**రెండు పార్టీల నేతలుగా :**

ఈ ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారుగా ఉన్నా రెండు పార్టీలకు చెందిన నేతలుగా ఉన్నారు. ఏపీలో చూస్తే వైసీపీ టీడీపీల మధ్య అగ్గి రాజుకున్న పరిస్థితి ఉంది. దాంతో ఎవరితో ఎవరు కలవాలని అనుకున్నా ఇబ్బందిగా మారుతోంది. గతంలో మాదిరిగా ఇతర పార్టీల నేతల ఇళ్లకు వెళ్ళి మాట్లాడుకోవడం మంతనాలు చేయడాలూ పూర్తిగా తగ్గిపోయాయి. దాంతో దాంతో ముద్రగడ వంటి ఒక కీలక నేత నేరుగా టీడీపీ కీలక నేతను కలవడాన్ని అంతా తలో విధంగా చూస్తున్నారు అని అంటున్నారు.

**మ్యాటర్ ఇదేనా :**



అయితే ఈ భేటీ స్నేహపూర్వకమైనదిగానే చెబుతున్నారు గత ఏడాది ముద్రగడ తీవ్ర అస్వస్తతకు గురి అయి ఆసుపత్రి పాలు అయ్యారు. ఆ సమయంలో ఆయనను చూడడానికి ఆసుపత్రికి నిమ్మకాయల చినరాజప్ప వెళ్లారు, అయితే వైద్యుల సూచనల మేరకు ఆయనను చూడకుండానే వెనక్కి వచ్చేశారు. అయితే తనను చూడాలని వచ్చిన నిమ్మకాయల చినరాజప్పను ఆసుపత్రి నుంచి బయటకు వచ్చి ఆరోగ్యం కుదుటపడిన తరువాత ముద్రగడ తానే వెళ్ళి కలవాలని అనుకున్నారు. అయితే అది ఇన్నాళ్ళకు వీలు పడింది అని అంటున్నారు. దాంతో ఇది కేవలం ఒక సాధారణ భేటీగానే చూస్తున్నారు.

**కూటమిని ఓడించేందుకు :**

ఇదిలా ఉంటే 2024 ఎన్నికల ముందు వైసీపీలో చేరిన ముద్రగడ కూటమిని ఓడించందుకు తీవ్రంగా ప్రయత్నించారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ని ఎమ్మెల్యే కానీయను అని శపథం పట్టారు. అక్కడ వైసీపీ అభ్యర్ధిగా పోటీలో ఉన్న వంగా గీతకు ప్రచారం చేసారు. ఒకవేళ వైసీపీ ఓడిపోతే తన పేరుని పద్మనాభ రెడ్డిగా మార్చుకుంటాను అని కూడా చెప్పి మరీ ఆ విధంగానే చేశారు. మొత్తానికి కూటమికి గట్టి ప్రత్యర్థిగా ఉన్న ముద్రగడ టీడీపీ సీనియర్ నేత మాజీ హోం మంత్రిని కలవడం అంటే రాజకీయంగా విశేషం అనే చెబుతున్నారు.

**పార్టీ బలోపేతానికి :**

ఇంకో వైపు చూస్తే గోదావరి జిల్లాలలో వైసీపీని బలోపేతం చేసే బాధ్యతలను ముద్రగడకు జగన్ అప్పగించారు. ఈ మధ్యనే తాడేపల్లికి వెళ్ళిన ముద్రగడ ఆయన కుమారుడు గిరితో జగన్ ఇదే విషయం మీద చర్చించారు అని ప్రచారం సాగింది. పైగా ముద్రగడ ఈ మధ్య ఆరోగ్య పరంగా కోలుకుని మళ్ళీ ప్రజా జీవితంలో యాక్టివ్ అవుతున్నారు. దాంతో పాటుగా కూటమి పాలనకు రెండేళ్ళ సమయం పూర్తి అవుతున్నందువల్ల ప్రజా వ్యతిరేకత నెమ్మదిగా వస్తోంది. దాన్ని క్యాష్ చేసుకోవాలని జగన్ దిశా నిర్దేశం చేస్తున్నారు. ఆ పనిలో చురుకుగా ఉన్న ముద్రగడ మధ్యలో నిమ్మకాయలను కలవడం మీదనే చర్చ సాగుతోంది. మరి ఈ స్నేహపూర్వకమైన భేటీ అయితే రాజకీయంగా వైరల్ అవుతోంది.


03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి


# వీరే ఈ ఏడాది పద్మశ్రీలు.. తెలంగాణ నుంచి ఇద్దరు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏటా మాదిరిగానే గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. భారత నాలుగో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీకి ఈసారి 45 మందిని ఎంపిక చేసింది. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణకు రెండు పురస్కారాలు దక్కినా, ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఒక్కరికీ రాలేదు. తమిళనాడు నుంచి ఏకంగా ఐదుగురిని అవార్డు వరించింది. తెలంగాణలో.. హైదరాబాద్ కు చెందిన డాక్టర్ కుమారస్వామి తంగరాజ్ తో పాటు మామిడి రామారెడ్డిలను పద్మశ్రీ వరించింది. వీరిలో కుమారస్వామి సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మైక్రో బయాలజీ (సీసీఎంబీ) శాస్త్రవేత్త. 30 ఏళ్లుగా ఈ ప్రతిష్ఠాత్మక సంస్థలో విధులు నిర్వర్తిస్తున్నారు. అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచారు. మనుషుల పరిణామ క్రమం, జన్యు సంబంధ వ్యాధులపై పెద్దఎత్తున పరిశోధనలు చేశారు. మరోవైపు రామారెడ్డి పశు సంవర్ధక, పాడిపరిశ్రమలో చేసిన ప్రయత్నాలకు పురస్కారం దక్కింది. ఇక పురస్కారాల పూర్తిజాబితా విడుదల కావాల్సి ఉంది. మొత్తం 54 మందికి పద్మశ్రీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

**రాష్ట్రాల వారీగా ఇలా...**

అంకెగౌడ, సురేశ్ హన్గవాడి (కర్ణాటక), అర్మిడ ఫెర్నాండెజ్, భ్రికల్యాభట్, రఘువీర్ తుకారాం ఖేడ్కర్ (మహారాష్ట్ర), భగవాన్ దాస్ రాయికర్, కైలాశ్ చంద్రపంత్ (మధ్యప్రదేశ్), బ్రిజ్ లాల్ భట్ (కశ్మీర్), బుద్రి తాటి (ఛత్తీస్ గఢ్), చరణ్ హెంబ్రామ్ (ఒడిశా), చిరంజిలాల్ యాదవ్ (ఉత్తర్ ప్రదేశ్), ధార్మిక్ లాల్ చునిలాల్ పాండ్యా (గుజరాత్), గఫ్రుద్దీన్ మెవాటి జోగి (రాజస్థాన్), హాలీవార్ (మేఘాలయ), ఇంద్రజిత్ సింగ్ సిద్ధు (చండీగఢ్), కె.పజ్నీవెల్ (పుదుచ్చేరి), ఖేమ్రాజ్ సుంద్రియాల్ (హరియాణా), కొల్లక్కయిల్ దేవకి అమ్మాజీ (కేరళ), మహేంద్ర కుమార్ మిశ్రా (ఒడిశా), మిర్ హాజీభాయ్ కసమ్ బాయ్ (గుజరాత్), మోహన్ నాగర్ (మధ్యప్రదేశ్), నరేష్ చంద్రవర్మ(త్రిపుర), నీలేష్ చంద్ర మండేవాలా (గుజరాత్), నూరుద్దీన్ అహ్మద్ (అసోం), ఒతువర్ తిరుత్తణి స్వామినాథన్ (తమిళనాడు), పద్మ గుర్మీత్ (లద్దాఖ్), పోకిలా లెక్తెపి (అసోం), పుణ్యమూర్తి నటేషణ్ (తమిళనాడు), ఆర్.క్రిష్ణన్ (తమిళనాడు), రఘుపత్ సింగ్ (యూపీ), రాజ స్తపతి కలియప్ప గౌండర్ (తమిళనాడు), రామచంద్ర గోడ్బలే (చత్తీస్‌గఢ్), ఎస్జీ సుశీలమ్మ (కర్ణాటక), సంగ్యుసంగ్ పొంగెరన్ (నాగాలాండ్), షఫీషాక్ (కశ్మీర్), దేవ్బా లాడ్ (మహారాష్ట్ర), శ్యాంసుందర్ (యూపీ), సింహాచల్ పాత్రో(ఒడిశా), టాగరామ్ భీల్ (రాజస్థాన్), తేచి గుబిన్ (అరుణాచల్ ప్రదేశ్), తిరువర్రూర్ భక్తవత్సలం (తమిళనాడు), విశ్వబంధు (బిహార్), ముమ్నామ్ జాత్ర సింగ్ (మణిపుర్).

# ప్రపంచాన్ని ట్రంప్ వణికిస్తుంటే.. పెద్దన్నను ప్రకృతి షాకిస్తోంది

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏ ముహుర్తంలో డొనాల్డ్ ట్రంప్ ను రెండోసారి అమెరికాకు అధ్యక్షుడిగా అమెరికన్లు ఎన్నుకున్నారో కానీ.. అప్పటి నుంచి ప్రపంచ దేశాలకు ఆయనో పెద్ద పీడగా మారారు. అమెరికా ఫస్ట్ పేరుతో ఆయన చేస్తున్న చేష్టలు.. తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచానికి కొత్త తిప్పలు తీసుకొస్తున్న పరిస్థితి. ఇటీవల కాలంలో ఎప్పుడూ లేని విధంగా అగ్రరాజ్య అధిపతి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అభినవ తుగ్లక్ మాదిరి ఆయన నిర్ణయాలు ఉంటున్నాయన్న విమర్శలు అంతకంతకూ పెరుగుతున్నాయి.అమెరికా శ్రేయస్సు కోసం.. దాని భవిష్యత్తు కోసం అవసరమైతే తాము కోరుకున్న ఏ దేశమైనా తమలో కలిసిపోవాలి.. తమ పాదాక్రాంతం కావాలన్నట్లుగా ఆయన వ్యాఖ్యలు వెగటు పుట్టిస్తున్నాయి. నిలకడ లేని విధానాలు.. నిర్ణయాలతో ప్రపంచ దేశాలు ఆగమాగం అవుతున్న పరిస్థితి. ఇలా ప్రపంచాన్ని ట్రంప్ వణికిస్తుంటే.. ఆ దేశాన్ని మాత్రం ప్రకృతి గజగజలాడేలా చేస్తోంది. ఊహించని రీతిలో చోటు చేసుకున్న వాతావరణ మార్పులు అమెరికాకు షాకులుగా మారాయి. భారీ మంచు తుఫాను ఆ దేశాన్ని వణికిస్తోంది.దేశంలోని పలు ప్రాంతాల్లో.. భారీ మంచు ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. మొత్తం 50 రాష్ట్రాల సముదాయమైన అమెరికాలో ప్రస్తుతం 18 పైగా రాష్ట్రాలు మంచు తుఫానుతో తీవ్రంగా ప్రభావితమవుతోంది. దేశ వ్యాప్తంగా దాదాపు 20 కోట్ల మంది ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. మంచు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బయట మొత్తం అడుగుల లోతున మంచు పేరుకుపోయింది. దీంతో జనజీవనం స్తంభించి పోయిన పరిస్థితి. పద్దెనిమిది రాష్ట్రాల్లో వాతావరణ అత్యవసర పరిస్థితిని విధించారు.ఫెర్న్ గా పేర్కొంటున్న ఈ తుఫాను ఆర్కిటిక్ బ్లాస్ట్ వల్ల ఉత్తర ధ్రువం నుంచి వీస్తున్న అతి శీతల గాలులే కారణంగా చెబుతున్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో దీని తీవ్రత మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అతి తీవ్రమైన తుఫానుగా వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఆ దశాబ్దంలోనే అత్యంత దారుణమైన తుఫానుగా మారినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటున్నారు. దీంతో అక్కడి ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.ఎంతో అత్యవసరమైతే తప్పించి ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావొద్దన్న హెచ్చరికల్ని స్థానిక ప్రభుత్వాలు జారీ చేశాయి చాలా రాష్ట్రాల్లో విమాన సర్వీసులు ఆపేశారు. దాదాపు 10 వేల విమానాల సర్వీసులు నిలిచిపోయాయి. చాలా రాష్ట్రాల్లో స్కూళ్లు.. కాలేజీలకు సెలవులు ప్రకటించారు. నిత్యవసర వస్తువుల కోసం ప్రజలు ఎగబడటంతో దుకాణాల్లో వస్తువులు ఖాళీ అయిపోయాయి. అత్యవసర సేవలకు అంతరాయం ఏర్పడిన పరిస్థితి.ఓక్లహామా నుంచి బోస్టన్ దాకా 1500 మైళ్ల మేర తీవ్ర తుఫానుకు ప్రభావితమైన పరిస్థితి. నార్త్ డకోటాతో సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు మైనస్ 20 నుంచి మైనస్ 40కు పడిపోయాయి. దీంతో వాహనాలు కూడా నడవని పరిస్థితి. టెక్సాస్ నుంచి వర్జీనియా వరకు భారీగా కురుస్తున్న మంచుతో అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ మొదలు కొని వాణిజ్య రాజధాని న్యూయార్క్ సైతం మంచులో కూరుకుపోయిన పరిస్థితి.అతి శీతల గాలులు భారీగా వీస్తున్న నేపథ్యంలో చాలా చోట్ల చెట్లు.. కరెంటు స్తంభాలు నేలకు ఒరుగుతున్నాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నపరిస్థితి. చలి తీవ్రతకు తాళలేక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్క శుక్రవారమే అమెరికా వ్యాప్తంగా 95 వేలకు పైగా కరెంటు కోతలు నమోదయ్యాయి. వీటిల్లో 37 వేలకు పైనే టెక్సాస్ లో చోటు చేసుకున్నాయి. మొత్తంగా ప్రకృతి కన్నెర్ర అగ్రరాజ్యాన్ని.. అగ్రరాజ్య ప్రజల్ని వణికిపోయేలా చేస్తున్న పరిస్థితి.

# పూలు కురవలేదు కానీ వీరి పెళ్లిలో మంచు కురిసింది.. సో స్పెషల్

**హైదరాబాద్ పెన్ పవర్:** శుక్రవారం వసంత పంచమి వేళ.. ఈ ఆలయంలో పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించాలని భావించిన పలువురు అందుకు తగ్గట్లే ప్లాన్ చేసుకున్నారు.రీల్ సీన్ కు ఏ మాత్రం తగ్గని ఈ రియల్ సీన్ ను.. రానున్న రోజుల్లో ఏదైనా సినిమాలోకి ఇట్టే వాడేయొచ్చు. విన్నంతనే చలి వణుకు పుట్టొచ్చు కానీ.. మొత్తం చదివిన తర్వాత మాత్రం ఈ తరహాలో పెళ్లి చేసుకోవాలంటే కోట్లాది రూపాయిలు ఉన్నా కుదరదు.. కేవలం ప్రకృతి మాత్రమే ఈ తరహా స్క్రిప్టు రాస్తుందని చెప్పాలి. పరమ శివుడు.. పార్వతిలు స్వయంగా పెళ్లి చేసుకున్నట్లుగా చెప్పే ప్రదేశంగా ఉత్తరాఖండ్ లోని జంగల్ చట్టిలోని త్రియుగినారాయణ టెంపుల్ ఫేమస్. అందుకే.. కొత్తగా పెళ్లిళ్లు చేసుకోవాలని అనుకునేవాళ్లు.. ఈ ఫేమస్ ఆలయంలో పెళ్లిళ్లు చేసుకోవటానికి ఆసక్తిని చూపుతుంటారు.శుక్రవారం వసంత పంచమి వేళ.. ఈ ఆలయంలో పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించాలని భావించిన పలువురు అందుకు తగ్గట్లే ప్లాన్ చేసుకున్నారు. ఇందులో భాగంగా పలు జంటలు.. వారి కుటుంబ సభ్యులు ఈ గుడడికి ప్రయాణమయ్యారు. అయితే.. ఇటీవల కాలంలో భారీగా కురుస్తున్న మంచుతో అక్కడి రోడ్లు మొత్తం బ్లాక్ అయ్యాయి. పెద్ద ఎత్తున ట్రాఫిక్ జాం నెలకొంది. దీంతో ముందుకు వెళ్లలేని పరిస్థితి. ఓవైపు దట్టంగా కురుస్తున్న మంచు. మరోవైపు ఎంతకూ ముందుకు కదలని వాహనాలు. ముహూర్తం ముంచుకొస్తున్న వేళలో.. వధూవరులు, వారి కుటుంబ సభ్యులు తాము ప్రయాణిస్తున్న వాహనాల్ని విడిచి పెట్టి.. ఆలయానికి నడుచుకుంటూ వెళ్లారు. భారీగా మంచు కురిసే వేళలో.. పెళ్లి చేసుకున్నాయి కొన్ని జంటలు. అలాంటి కోవలోకే వస్తుంది మేరఠ్ కు చెందిన సూరజ్.. దీక్షల పెళ్లి. సాధారణంగా ఘనంగా పెళ్లిళ్లు చేసుకునే వేడుకల్లో పూల వర్షం కురిపిస్తుంటారు. అయితే.. ఇది ప్రకృతి రాసిన స్క్రిప్టు కావటంతో పూలకు బదులు..
మంచు తుంపరులుగా కురిసి.. అక్కడి వారందరికి జీవితంలో మర్చిపోలేని అనుభవాన్ని.. అనుభూతిని మిగిల్చింది. ఈ పెళ్లిని తమ జీవితంలో మర్చిపోలేమని.. పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పెళ్లికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



# అనంతపురం జిల్లాకు ఏమైంది? 3 రోజులుగా కాకులు.. పావురాలు చనిపోతున్నాయి



**హైదరాబాద్ పెన్ పవర్:** అనూహ్యంగా చోటు చేసుకుంటున్న ఉదంతాలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఎందుకు జరుగుతున్నాయి? ఎలా జరుగుతున్నాయో అర్థం కాక సామాన్యులు తల పట్టుకుంటున్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఘటనల్ని తాము చూడలేదని చెబుతున్నారు. ఏపీలోని అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పావురాలు.. కాకులు ఇట్టే కిందకు పడి చనిపోతున్నాయి. అప్పటివరకు బాగున్నట్లే బాగుండి.. ఒక్కసారిగా చెట్ల మీద నుంచి పడి చనిపోతున్న విషాద ఉదంతాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. అనంతపురం జిల్లా శ్రీక్రిష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల నుంచి పదుల సంఖ్యలో పావురాలు.. కాకులు చనిపోతున్న వైనం ఆందోళనకు గురి చేస్తోంది. ఎస్కేయూకు సమీపంలోని వనమిత్ర అటవీ ఉద్యాన పరిసరాల్లో పావురాలు సైతం ఇదే తరహాలో చనిపోతున్నాయి. అకస్మాత్తుగా చెట్ల మీద నుంచి కిందకు పడిపోతున్న వైనం ఆందోళనకు గురి చేస్తోంది.ఈ వరుస ఉదంతాలతో సామాన్యులు హడలిపోతున్నారు. ఈ నేపథ్యంలో శ్రీక్రిష్ణ దేవరాయల విశ్వవిద్యాలయం వ్రక్ష.. జంతుశాస్త్ర విభాగాలకు చెందిన ప్రొఫెసర్లు స్పందిస్తున్నారు. ఏఎన్ఎన్ ఇన్ ఫ్లూయెంజా వైరస్ కారణంగా ఈ పక్షులు చనిపోతున్నట్లుగా చెబుతున్నారు. చనిపోయిన కాకులు.. పావురాల్ని చేతులతో ముట్టుకోవద్దని.. వాటిని తాకితే శ్వాసకోశ.. కళ్లకలక లాంటి సమస్యలు తలెత్తే వీలుందని హెచ్చరిస్తున్నారు.ఇలా చనిపోయిన పక్షుల్ని నేరుగా తాకకుండా ఏదైనా వస్తువు సాయంతో గుంతలు తీసి.. అందులో పూడ్చేయాలని.. ఆ వస్తువుల్ని మళ్లీ వాడకుండా జాగ్రత్తలు తీసుకోవటం మంచిదని చెబుతున్నారు. లేదంటే.. వాటిని దహనం చేయటం కూడా మంచిదేనని సూచన చేస్తున్నారు.

# కారు ఆపకుండా వెళ్లిపోయిన హోంమంత్రి.. స్పాట్ నుంచే మాజీ ఎమ్మెల్యే ఫోన్..

**హైదరాబాద్ పెన్ పవర్:** అనకాపల్లి జిల్లాలో టీడీపీ అంతర్గత రాజకీయాలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా హోంమంత్రి అనిత వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పార్టీ నేతలు ఆ విషయాన్ని ఆమెకు ఫోన్ చేసి మరీ చెప్పేస్తున్నారు. మమ్మల్ని అవమానిస్తారా? అంటూ ఆగ్రహంతో ఊగిపోతున్నారు. మంత్రి అనకాపల్లి పర్యటన సందర్భంగా ఆదివారం చోటుచేసుకున్న ఓ సంఘటనకు సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ప్రస్తుతం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. ఆదివారం అనకాపల్లి వచ్చిన హోంమంత్రి అనితతో మాట్లాడేందుకు ఆయన ప్రయత్నించగా, మంత్రి కారు ఆపకుండా వెళ్లిపోయారు. ఈ విషయమై ఆయన నేరుగా హోంమంత్రికే ఫోన్ చేసి నిరసన వ్యక్తం చేశారు.

హోంమంత్రి అనితకు ఫోన్ చేసిన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తమకు ఎదురవుతున్న అవమానాలపై ఏకరువు పెట్టారు. తాను ఎమ్మెల్యేని కాదన్న ఆలోచనతో చిన్నచూపు చూస్తారా? అంటూ సూటిగా ప్రశ్నించారు. తాను సహచర నేతలతో కలిసి మీతో మాట్లాడేందుకు రోడ్డుపై వేచి ఉన్నామని, కారు ఆపుతుండగా, డ్రైవర్ వెళ్లిపోవడం ఏంటని మంత్రికి ఫోన్ లో నిలదీశారు. అటువైపు నుంచి హోంమంత్రి మాట్లాడుతూ మిమ్మల్ని చూడలేదని, చూస్తే అలా వెళ్లిపోయేదాన్ని కాదని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ విషయమై మరింత ఘాటుగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ తాము మిమ్మల్ని తప్పు పట్టడం లేదని, మీ సిబ్బంది తీరు సరిగా లేదంటూ చెబుతున్నామని వ్యాఖ్యానించారు.



అనకాపల్లిలో టీడీపీ నేతలకు విలువ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ ఎమ్మెల్యే పీలా. ప్రభుత్వ కార్యక్రమాలపై తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు. ఇటీవల అడ్డురోడ్డు డివిజన్ కార్యాలయం ప్రారంభించిన సమయంలో తమకు సమాచారం ఇవ్వలేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. ముగ్గురు మంత్రులు పర్యటించిన ఆ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడికి సమాచారం ఇవ్వరా? అంటూ నిలదీశారు. పార్టీ పరువు పోతుందనే ఉద్దేశంతో తాము మంత్రుల పర్యటనకు రావాల్సివచ్చిందని వ్యాఖ్యానించారు.

పరిస్థితి ఇలానే ఉంటే తాము అధినేత చంద్రబాబు వద్దే తేల్చుకుంటామని హెచ్చరించారు. మమ్మల్ని అన్నిరకాలుగా అవమానిస్తున్నారని, రోడ్డుపైకి లాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి అనకాపల్లి ఉత్సవాలకు పాసులు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

హోంమంత్రి అనిత, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఫోన్ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మంత్రితో మాజీ ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడుతుండగా, అక్కడే ఉన్న కార్యకర్త ఎవరో ఆ వీడియోను రికార్డు చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. వీడియోలో మంత్రి అనిత మాట్లాడిన మాటలు కూడా స్పష్టంగా వినిపిస్తున్నాయి. ఇక గత ఎన్నికల్లో జనసేన నేత కొణతాల రామకృష్ణకు అనకాపల్లి సీటును కేటాయించారు. దీంతో చివరి నిమిషంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పోటీ నుంచి తప్పుకోవాల్సివచ్చింది. మరోవైపు పార్టీ అధికారంలోకి వచ్చిన నుంచి తనకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని మాజీ ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏడాదిన్నర తర్వాత తన ఆగ్రహాన్ని బహిరంగంగా వ్యక్తపరచడం చర్చనీయాంశంగా మారింది.

# సూర్యకుమార్ యాదవ్ ఫామ్ పై రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు

- టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై రోహిత్ శర్మ ప్రశంసలు
- సూర్య ఒక పెద్ద ఆటగాడని, అతని ఫామ్ జట్టుకు ఎంతో ముఖ్యమని వ్యాఖ్య
- అతడి అనూహ్య షాట్లు బౌలర్లపై తీవ్ర ఒత్తిడి పెంచుతాయన్న రోహిత్
- ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్ శైలిని కూడా మెచ్చుకున్న హిట్ మ్యాన్
- ప్రపంచకప్ ఒత్తిడిని తట్టుకునే సత్తా జట్టుకు ఉందని ధీమా



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తిరిగి ఫామ్‌లోకి రావడంపై హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ప్రశంసలు కురిపించాడు. సూర్య ఒక 'బిగ్ ప్లేయర్' అని, అతని ఫామ్ జట్టుకు ఎంతో మేలు చేస్తుందని అన్నాడు. స్వదేశంలో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు ముందు సూర్య లయ అందుకోవడం జట్టుకు చాలా కీలకమని అభిప్రాయపడ్డాడు. జియోహాట్‌స్టార్‌తో మాట్లాడుతూ రోహిత్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "సూర్య లాంటి కీలక ఆటగాడు ఫామ్‌లో లేకపోతే జట్టు బ్యాటింగ్ లైనప్ బలహీనపడుతుంది. అతను నిలకడగా రాణించే ఆటగాడు. సూర్య తన అసాధారణ షాట్లతో ప్రత్యర్థి బౌలర్ల ప్రణాళికలను దెబ్బతీస్తాడు. బంతిని ఊహించని ప్రదేశాలకు తరలిస్తూ ఒత్తిడి పెంచుతాడు. అలాంటి ఆటగాడు ఫామ్‌లో ఉంటే జట్టు మొత్తం ఆత్మవిశ్వాసంతో ఉంటుంది" అని వివరించాడు. ఇటీవలే న్యూజిలాండ్‌పై జరిగిన మ్యాచ్‌లో సూర్య 82 పరుగులతో అజేయంగా నిలిచి, దాదాపు 23 ఇన్నింగ్స్‌ల తర్వాత అర్ధశతకం నమోదు చేసిన విషయం తెలిసిందే. సూర్యకుమార్‌కు ఆటపై మంచి అవగాహన ఉందని రోహిత్ తెలిపాడు. "ఐపీఎల్‌లో మేమిద్దరం కలిసి చాలా మ్యాచ్‌లు ఆడాం. ఆటలోని పరిస్థితులపై అతని స్పందన చాలా స్పష్టంగా ఉంటుంది. జట్టులోని ఆటగాళ్ల నుంచి అత్యుత్తమ ప్రదర్శన ఎలా రాబట్టాలో అతనికి బాగా తెలుసు" అని అన్నాడు. ఇదే సమయంలో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్‌ను కూడా రోహిత్ మెచ్చుకున్నాడు. "అభిషేక్ కేవలం దూకుడుగా ఆడటమే కాదు, చాలా తెలివిగా బ్యాటింగ్ చేస్తున్నాడు. పవర్‌ప్లేలో అతను ఇచ్చే మెరుపు ఆరంభాలు జట్టుకు సగం పని పూర్తి చేస్తాయి. బౌలర్లను ఎదుర్కోవడానికి అతను నెట్స్‌లో చాలా కష్టపడతాడు" అని రోహిత్ పేర్కొన్నాడు. ప్రపంచకప్‌లో ఒత్తిడితో కూడిన క్షణాలు ఎదురైనా, వాటిని తట్టుకుని నిలబడే సత్తా భారత ఆటగాళ్లకు ఉందని ధీమా వ్యక్తం చేశాడు.

# సంజూకి డేంజర్ బెల్స్... రేసులోకి దూసుకొచ్చిన ఇషాన్ కిషన్!

- ఇషాన్ కిషన్ మెరుపు ఇన్నింగ్స్‌తో సంజూ శాంసన్ ఓపెనింగ్ స్థానంపై ఒత్తిడి
- అభిషేక్ శర్మతో కలిసి ఓపెనర్‌గా వస్తున్న సంజూ వరుసగా విఫలం
- ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ఓపెనర్
- వరల్డ్ కప్ తుది జట్టులో స్థానానికి కివీస్ సిరీస్ సంజూకి కీలకం
- శాంసన్ టెక్నిక్‌పై మాజీ క్రికెటర్ డబ్ల్యూవీ రామన్ ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్‌కు సమయం దగ్గరపడుతున్న వేళ టీమిండియాలో ఓపెనింగ్ స్థానంపై ఆసక్తికర చర్చ మొదలైంది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఓపెనర్‌గా సంజూ శాంసన్ వరుసగా విఫలమవుతుండగా, మరోవైపు ఇషాన్ కిషన్ (32 బంతుల్లో 76) మెరుపు ఇన్నింగ్స్‌తో తన పునరాగమనాన్ని ఘనంగా చాటాడు. దీంతో అభిషేక్ శర్మకు జోడీగా ఎవరిని బరిలోకి దించాలనే దానిపై తీవ్ర చర్చ కొనసాగుతోంది. టెస్టు, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను పక్కనపెట్టి మరీ సంజూ శాంసన్‌కు టీమ్ మేనేజ్‌మెంట్ ఓపెనర్‌గా అవకాశాలు ఇచ్చింది. గతంలో ఐదు మ్యాచ్‌లలో మూడు సెంచరీలు సాధించిన రికార్డుతో జట్టులోకి వచ్చిన శాంసన్, తనకిచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమవుతున్నాడు. కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లలో కేవలం 10, 6 పరుగులకే ఔటయ్యాడు. ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో అతని బలహీనత మరోసారి బయటపడింది. గతంలో ఇంగ్లండ్ సిరీస్‌లోనూ జోఫ్రా ఆర్చర్ వంటి ఫాస్ట్ బౌలర్ల చేతిలో అవుటై తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ ఓపెనర్ డబ్ల్యూవీ రామన్.. శాంసన్ బ్యాటింగ్ టెక్నిక్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "బంతి వేగానికి తగ్గట్టు బ్యాట్ స్వింగ్ వేగాన్ని సర్దుబాటు చేసుకోనంత వరకు శాంసన్ నిలకడగా రాణించలేడు. ఒక కారును అన్నిచోట్లా, అన్ని సమయాల్లో ఒకే వేగంతో నడపలేం కదా" అంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశాడు.

ఇక, స్వదేశంలో జరగనున్న వరల్డ్ కప్ టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో ఉన్న భారత్‌కు ఈ సిరీస్ కీలకం. జట్టు కూర్పు దాదాపు ఖరారైనప్పటికీ, ఓపెనింగ్ స్థానంపై నెలకొన్న ఈ పోటీ తలనొప్పిగా మారింది. ఇవాళ జరిగే మూడో టీ20లో రాణించకపోతే సంజూ శాంసన్ ప్రపంచకప్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారే ప్రమాదం ఉంది.

# దెబ్బకు దిగొచ్చిన పాకిస్థాన్.. టీ20 ప్రపంచకప్‌కు జట్టు ప్రకటన

- టీ20 ప్రపంచకప్ కోసం 15 మంది సభ్యుల జట్టును ప్రకటించిన పీసీబీ
- బహిష్కరణ ఊహాగానాలకు తెరదించుతూ టోర్నీలో పాల్గొంటున్నట్లు వెల్లడి
- సల్మాన్ అలీ అఘా సారథ్యంలో బరిలోకి దిగనున్న పాకిస్థాన్
- జట్టులోకి తిరిగి వచ్చిన బాబర్ ఆజం, షహీన్ అఫ్రిది
- పేసర్ హారీస్ రవూఫ్, వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్‌లపై వేటు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో తమ భాగస్వామ్యంపై నెలకొన్న సందిగ్ధతకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తెరదించింది. బంగ్లాదేశ్‌కు మద్దతుగా టోర్నీని బహిష్కరిస్తుందన్న ఊహాగానాలను పక్కనపెడుతూ ఇవాళ 15 మంది సభ్యులతో కూడిన జట్టును అధికారికంగా ప్రకటించింది. సల్మాన్ అలీ అఘా సారథ్యంలో పాక్ జట్టు ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగనున్నట్లు స్పష్టం చేసింది. ఇటీవల బంగ్లాదేశ్ ఈ టోర్నీ నుంచి తప్పుకోవడంతో, ఆ దేశానికి మద్దతుగా పాకిస్థాన్ కూడా అదే బాటలో పయనిస్తుందని ప్రచారం జరిగింది. అయితే, టోర్నీ నుంచి వైదొలిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఐసీసీ హెచ్చరించిన కొద్ది గంటల్లోనే పీసీబీ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఆకిబ్ జావెద్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, హెడ్ కోచ్ మైక్ హెస్సన్ ఆధ్వర్యంలో సమతూకంతో కూడిన, దూకుడైన జట్టును ఎంపిక చేసినట్లు పీసీబీ పేర్కొంది.

**తిరిగొచ్చిన బాబర్, షహీన్.. రవూఫ్, రిజ్వాన్‌లకు షాక్**

అభిమానులకు ఊరటనిచ్చేలా స్టార్ ప్లేయర్లు బాబర్ ఆజం, షహీన్ షా అఫ్రిది తిరిగి జట్టులోకి వచ్చారు. ఇటీవలి టీ20 సిరీస్‌లకు దూరమైన ఈ ఇద్దరు సీనియర్లు జట్టుకు ఎంతో స్థిరత్వాన్ని తీసుకువస్తారని భావిస్తున్నారు. బాబర్ రాకతో బ్యాటింగ్ లైనప్ బలోపేతం కానుండగా, షహీన్, నసీమ్ షా పేస్ దళాన్ని ముందుండి నడిపించనున్నారు.

అయితే, ఈ జట్టు ఎంపికలో కొన్ని అనూహ్య నిర్ణయాలు కూడా ఉన్నాయి. స్టార్ ఫాస్ట్ బౌలర్ హారీస్ రవూఫ్‌పై సెలక్టర్లు వేటు వేశారు. 2025 ఆసియా కప్‌లో ఫామ్ కోల్పోవడం, ఫిట్‌నెస్ సమస్యల కారణంగా అతడిని పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. అలాగే, బిగ్ బాష్ లీగ్‌లో పెద్దగా రాణించని సీనియర్ వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్‌కు కూడా జట్టులో చోటు దక్కలేదు.

**పాకిస్థాన్ జట్టు:** సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖవాజా మహ్మద్ నఫాయ్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ సల్మాన్ మీర్జా, నసీమ్ షా, సాహిబ్జాదా ఫర్హాన్ (వికెట్ కీపర్), సైమ్ అయూబ్, షహీన్ షా అఫ్రిది, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్ (వికెట్ కీపర్), ఉస్మాన్ తారిఖ్.

# టాప్ టెక్నీషియన్లు హీరోగానూ సక్సెస్ అయ్యేనా?

రుహానీ శర్మ అప్రయత్నమైన దయ







సన్‌లైట్ ఎల్లో చీరలో ఆకాంక్ష పూరి అప్రయత్నంగా సొగసును ప్రసరిస్తుంది

టెక్నీషియన్లు మ్యాకప్ వేసుకుని నటులుగా తెరంగేట్రం చేయడం కొత్తేం కాదు. చాలా కాలంగా కొనసాగుతున్నదే. తాజాగా మరికొంత మంది టెక్నీషియన్లు హీరోలగా ఎంట్రీ ఇస్తున్నారు. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను సంపాదించుకున్నరాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ -ఎల్లమ్మ-తో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఎప్పటి నుంచో మనసులో నటించాలి అనే కోరిక ఉన్నా ఇంత కాలం పెదవి దాటి రాలేదు. -ఎల్లమ్మ-కు హీరో సెట్ అవ్వకపోవడంతో? అందుకోసం తానే హీరోగా మారుతున్నాడు. ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ హీరో కం మ్యూజిక్ డైరెక్టర్ గా పని చేస్తున్నాడు. ఇందులో డప్పు కళాకారుడిగా కనిపించనున్నాడు. అలాగే పాన్ ఇండియా డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కూడా నటుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. -డీసీ- సినిమాతో హీరోగా తెరంగేట్రం చేస్తున్నాడు. సినిమాలో ఆయనకు జోడీగా వామిగా గబ్బి నటిస్తోంది. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. ఈ సినిమా తర్వాత లోకేష్ నటుడిగా కొన సాగుతుడా? లేదా? అన్నది చూడాలి. అలాగే మాలీవుడ్ డైరెక్టర్ అభిషన్ జీవింత్ -విత్ లవ్- తో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఇందులో అనస్వర రాజన్ హీరోయిన్ గా నటిస్తోంది. మదన్ ధర్శకత్వం వహిస్తున్నాడు. వచ్చే నెలలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే టాలీవుడ్ కోరియోగ్రాఫర్ యష్ ని హీరోగా పరిచయం చేసే బాద్యత స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు తీసుకున్నారు. యశ్ హీరోగా -ఆకాశం దాటి వస్తావా- అనే చిత్రాన్ని రాజుగారు ప్రారంభించి చాలా కాలమవుతోంది. శశి కుమార్ ని డైరెక్టర్ గా ఎంచుకున్నారు. కానీ ఈ సినిమా ఏ దశలో ఉందో? తెలియదు. ప్రకటించి చాలా కాలమవుతుంది. రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది. కానీ షూటింగ్ పూర్తయిందా? అసలు ఈ సినిమా ఉందా? రద్దయిందా? అన్నది కూడా క్లారిటీ లేదు. అలాగే ఫైట్ మాస్టర్ ఫీటర్ హెయిన్స్ హీరోగా ఓ సినిమా చేస్తున్నట్లు ప్రకటన వచ్చింది. కానీ ఆ సినిమా ప్రారంభమైందా? లేదా? అన్నది తెలియదు. ఈ చిత్రానికి వెట్రీ మారన్ డైరెక్టర్ గా ఫిక్స్ అయ్యారు. ప్రభుదేవా కూడా తొలుత కొరియోగ్రాఫర్ గానే పని చేసాడు. ఆ తర్వాతే నటుడిగా, దర్శకుడిగా తెరంగేట్రం చేసి సక్సెస్ అయ్యాడు. రాఘవ లారెన్స్ కూడా కొరియోగ్రాఫర్ గానే ఎంట్రీ ఇచ్చి దర్శకుడిగా, హీరోగా సక్సెస్ అయిన సంగతి తెలిసిందే.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965